కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల
మంగళవారం 5, సెప్టెంబర్ 2023 16 పేజీలు



## విద్యార్థుల ఎదుగుదలే ఉపాధ్యాయుడి లక్ష్యం




2లో...

- అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలేది ఉపాధ్యాయుడు
- విద్యా కుసుమాలను దేశానికి అందిస్తున్న ఉపాధ్యాయులు
- తల్లిదండ్రుల తరువాత స్థానం గురవులదే
- ఉత్తమ ఉపాధ్యాయులకు నేడు సన్మానం

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** తల్లిలా లాలిస్తాడు.. తండ్రిలా రక్షిస్తాడు.. మిత్రునిలా చేరదీస్తాడు. వృత్తిపరమైన జీవితాన్ని విద్యార్థులకు అంకితం చేస్తాడు. తల్లిదండ్రుల తరువాత స్థానం గురవులది.

# సదరం స్లాట్ పరేషాన్

వివరాలు 2 లో..



- 10 నిముషాల వ్యవధిలోనే ముగుస్తున్న బుకింగ్
- నెలల తరబడి ఇదే పరిస్థితి
- అర్హులకు దక్కని అవకాశం
- నిరాశగా వెనుదిరుగుతున్న దివ్యాంగులు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**
సదరం స్లాట్ బుకింగ్ కోసం దివ్యాంగులు అవస్థలు పడుతున్నారు. ప్రతినెల వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సదరం శిబిరాలను మీ సేవా కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకుందామనుకుంటే గంటలోపే స్లాట్ ముగుస్తుంది. దీంతో అర్హులైన దివ్యాంగులు దరఖాస్తు చేసుకోలేక నిరాశతో వెనుదిరిగి వెళ్లాల్సి వస్తుంది. కొంమంది దివ్యాంగ శాతం (డిసెబిలిటి) తక్కువగా ఉన్నా, సదరం శిబిరాలలో వైద్యులకు మచ్చిక చేసుకొని మధ్యవర్తుల ద్వారా సదరం సర్టిఫికెట్లు పొందుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఇందుకు గాను సదరం స్లాట్ బుకింగ్ తేది సమాచారం వీరికి ముందుగానే చేరుతుండటంతో ఈ పరిస్థితి నెలకొంటున్నట్లు ప్రచారం ఉంది.

### అర్హులైన ప్రతీ రైతుకు రుణ మాఫీ సొమ్ము

## అందేలా చర్యలు

- రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి తన్నీరు హరీష్ రావు
- ప్రభుత్వ కార్యక్రమాల అమలు, లక్ష్యాలపై రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్




2లో...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి రైతుకు రుణ మాఫీ సొమ్ము అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వివిధప్రభుత్వ కార్యక్రమాల అమలు, లక్ష్యాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.

### ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల పేరుతో

## యువకులను దగా చేస్తున్న మాఫియా



8 లో..

- కోట్లాది రూపాయలు చేతులు మారిన వైనం
- ఆత్మహత్యలకు పాల్పడుతున్న బాధితులు
- అధికార పార్టీ ఎమ్మెల్యేపై అభియోగం చేసిన భాజపా
- కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేసిన భాజపా అధ్యక్షులు రావుల రాజేందర్
- బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా

## క్షేత్ర స్థాయిలో డ్రైడే నిర్వహించాలి

- భారీ వర్షాల నేపథ్యంలో అధికారులందరూ అందుబాటులో ఉండాలి
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2లో...

## దివ్యాంగులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

- 175 మంది దివ్యాంగులకు 211 ఉపకరణాలు పంపిణీ
- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్



2వ పేజీలో...

**కరీంనగర్ ప్రభాతవార్త:** దివ్యాంగులకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించి, వారికి అండగా నిలుస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్స్‌లో జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్షా-అలీమ్ కో వారి ఆధ్వర్యంలో 0 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల 175 మంది దివ్యాంగులకు ఉచిత ఉపకరణాలను రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పంపిణీ చేశారు.

# పోషణ్ అభియాన్‌తో ఆరోగ్య తెలంగాణ సాధ్యం

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పోషణ్ అభియాన్ కార్యక్రమంతో ఆరోగ్య తెలంగాణ సాధ్యమవుతుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. సోమవారం రోజున కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జగిత్యాల జిల్లాలోని మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పోషణ్ అభియాన్ కార్యక్రమ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించిన అనంతరం పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ్ అభియాన్ పథకం సెప్టెంబర్ 1 నుంచి 30 తారీఖు వరకు గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయిలలో పోషణ్ అభియాన్‌పై పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఇందులో ముఖ్యంగా తెలంగాణలోని పౌష్టికాహార లోపాన్ని పిల్లలలో, గర్భిణీలలో, బాలింతలలో నివారించడం, రక్తహీనతను తగ్గించడం, రక్తహీనతను, డయేరియా, మంచినీరు, పరిశుభ్రత, పారిశుద్ధ్యం, పౌష్టికాహారం గురించి ప్రజల్లో చైతన్యం కలిగించేలా ప్రణాళికతో కార్యక్రమాలు నిర్వహించడం, గ్రామ ప్రజల్లో చైతన్యం కలిగించుటకు జన ఆందోళన్ కార్యక్రమాలను, అవగాహన కార్యక్రమాలను, ఇంటింటికి అంగన్వాడీ కౌన్సిలింగ్ సేవలను చేపట్టడం జరుగుతుంది. తల్లి పాల ప్రాముఖ్యత, స్వస్త్ బాలక్ స్పర్ధ, పోషన్ భి పఢై బి, మిషన్ లైఫ్ ద్వారా పోషక ఆహారాన్ని మెరుగుపరుచుకోవడం, మిల్లేట్స్,



పోషణ వాటికలను ప్రోత్సహించడం, మేరి మాత మేరి దేశ్, గిరిజన ప్రాంతాల్లో పోషక ఆహారం అవగాహన, రక్తహీనత శిబిరాలు ఏర్పాటు చేయడం, అవగాహన కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాలపై జిల్లా అధికారులకు జిల్లా కలెక్టర్ దిశ నిర్దేశం చేశారు. ఈ పోషణ మాసంలోని కార్యక్రమాల్లో జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో చేసి పోషణ అభియాన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు, జిల్లా అధికారులు, సిడిపివోలు, పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా క్షేత్ర స్థాయిలో డ్రైడే నిర్వహించాలి

మొదటి పేజి తురువాయి..

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** జిల్లాలో భారిగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ శాఖ అధికారులందరూ స్థానికంగా అందుబాటులో ఉండి అప్రమత్రతా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అదేశించారు. సోమవారం సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 12 దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా క్షేత్ర స్థాయిలో డ్రైడే పకడ్బందిగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ శాఖల అధికారులందరూ స్థానికంగా హెడ్ క్వార్టర్‌లో అందుబాటులో ఉండాలని సూచించారు. వర్షాల ద్వారా ప్రాణ అస్తి నష్టాలు సంభవించకుండా అప్రమత్తతా చర్యలు చేపట్టాలని అన్నారు. జలాశయాలు, చెరువుల నీటి మట్టాలను ఎప్పటికప్పుడు కనిపెట్టుకుంటూ ఉండాలని అన్నారు. ప్రవాహం ఉన్న ఒర్రెలు, వాగుల వద్దకు ఎవరు రాకుంఒడా పర్యవేక్షణ చేయాలని అన్నారు. వర్షాల నేపథ్యంలో నీరు నిల్వ ఉండి సీజనల్ వ్యాధులు దరిచేరే అవకాశం ఉంటుందని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి మంగళవారం , శుక్రవారం డ్రైడే నిర్వహించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు ఆనందర్‌కుమార్, మధుసూదన్ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఎదుగుదలే ఉపాధ్యాయుడి లక్ష్యం

మొదటి పేజి తురువాయి..

సమాజానికి, దేశానికి ఉపయోగపడే మేధావులను విద్యావంతులను తయారు చేయడం వెనుక ఉపాధ్యాయుల కృషి వెలకట్టలేనిది. ఓ శాస్త్రవేత్తగా, డాక్టర్, ఇంజనీర్, న్యాయవాది, ప్రజాప్రతినిధితో పాటు వివిధ రంగాలలో ప్రతి ఒక్కరు రాణిస్తున్నారంటే వెనుకాల విదా ్యభోదన చేసిన గురువులనేది గుర్తించాలి. ఈ క్రమంలోనే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర వ్రహిస్తూ ఉపాధ్యాయ వృత్తి విలువలను గురువుల కృషిని గుర్తు చేసుకుంటూరు. సర్వీస్ కాలంలో వేలాది మంది శిష్యులను సంపాదించుకునే భాగ్యం గురువులకు మాత్రమే దక్కుతుంది. తరగతి గదులలో విద్యార్థులతో స్నేహభావంతో మెలుగుతూ విద్యాబుద్దులు నేర్పి వారి ఉన్నతిని కాంక్షించేది ఉపాధ్యాయులే. విద్య అనేది ఒక ఆయుధం లాంటిదని నెల్సన్ మండేలా పేర్కొన్న విషయా న్ని రుజువు చేయడంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక శ్రద్ద కనబరుస్తున్నారనేది అందరికీ తెలిసిందే. వేలాది విద్యా కుసుమాలను దేశానికి అందిస్తున్న ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది. విద్యావేత్త, తత్వవేత్తగా పేరొంది ఉపాధ్యాయ వృత్తి నుండి అంచెలంచెలుగా భారత రాష్ట్రపతి స్థాయికి ఎదిగారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. నేటికీ ఎంతో మంది ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగుతున్నారు. 1962 నుండి 1967 వరకు దేశ రెండవ రాష్ట్రపతిగా పనిచేశారు సర్వేపల్లి. 1952 నుండి 1962 వరకు ఉప రాష్ట్రపతిగా పనిచేశారు. 1946లో ఏర్పడిన భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులుగా పనిచేశారు. 1949లో దేశంలో ఉన్నత విద్యా సంస్కరణలు ప్రవేశపెట్టాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అధ్యక్షుడిగా పనిచేశారు సర్వేపల్లి రాధాకృష్ణన్. రాష్ట్రపతిగా పదవీ భాద్యతలు చేపట్టిన అనంతర ం కొ ందరు శిష్యులు, మిత్రులు ఆయన వద్దకు వెళ్లి పుట్టిన రోజు జరుపుకోవాలని సర్వేపల్లిని కోరారు. పుట్టిన రోజును జరుపుకునే బదులు తాను జన్మి ంచిన రోజున ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటే బాగుంటుందని. అందుకు నేను గరి ్వస్తానని సర్వేపల్లి పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తి పట్ల తన ప్రేమను చాటుకున్నారు. అప్పటి నుండి ఆయన జన్మించిన రోజును సెప్టెంబర్ 5న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపు కుంటున్నారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజున జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి సన్మాని స్తారు. ఉపాధ్యాయ వృత్తి ప్రాధాన్యతను తెలియ జేస్తారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలు, ఆశయాలను, లక్ష్యాలను గుర్తు చేసుకుంటూరు. ప్రతి ఒక్కరూ సర్వేపల్లిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచిస్తారు. పండుగ వాతావరణంలో విద్యా సంస్థల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరుపు కుంటూరు. 1888, సెప్టెంబర్ 5న తమిళనాడు రాష్ట్రంలోని తిరుత్తణి గ్రామంలో సర్వేపల్లి జన్మించారు. భార్య శివకామి, తల్లి సీతమ్మ, తండ్రి వీరస్వామి. మద్రాస్ క్రిస్టియన్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1906లో మద్రాస్ యూనివర్సిటీలో ఎంఎ ఫిలాసఫీ పూర్తి చేసి తత్వవేత్తగా పేరొందాడు. ఇండియన్ ఫిలాసఫీ మీద అధ్యయనం చేశారు. 1962 నుండి ఆయన పుట్టిన రోజును జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నారు. రవీంధ్రనాథ్ ఠాగూర్ రచనలు ఆయనను ఎంతగానో ఆకర్షించాయి. 1918లో ప్రొఫెసర్ ఆఫ్ ఫిలాసఫీ మైసూర్ యూనివర్సిటీలో పనిచేసే టప్పుడు సర్వేపల్లి ఎన్నో రచనలు చేశారు. 1931 నుండి 1936 వరకు ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్‌గా పనిచేశారు. 1946 నుండి 1952 వరకు ఐక్యరాజ్యసమితిలో భాగమైన యునెస్కో లో స్వదేశం తరవున ప్రతినిధిగా పనిచేశారు. దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం 1954లో భారతరత్న అవార్డును అందజేసింది. మరెన్నో అవార్డులను అందుకు న్నారు. 15 సార్లు నోబెల్ సాహిత్య బహుమ తులు, 11 సార్లు నోబల్ శాంతి బహుమతులను సర్వేపల్లి అందుకున్నారు. రాధాకృష్ణన్ తనకు కృష్ణుడుతో సమానమని జాతిపిత మహాత్మా గాంధీ పేర్కొనగా తనకు ఉపాధ్యాయుడు అని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పేర్కొన్నారు. భారత రాష్ట్రపతిగా 11 దేశాల్లో పర్యటించి ఆయా దేశాల అధ్యక్షులతో వర్తక వాణిజ్య తదితర సంబంధాలపై చర్చించారు. అమెరికా, రష్యా దేశాల్లో పర్యటించి దేశాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. పట్టుదల, ఆత్మవిశ్వాసంతో రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన సర్వేపల్లి అందరికీ ఆదర్శప్రాయుడు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానంతో పాటు విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించి బహుమతులను ప్రధానం చేస్తారు. దేశానికి విశిష్ట సేవలందించిన రాధాకృష్ణన్ 17 ఏప్రిల్, 1975లో తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నైలో తుది శ్వాస విడిచారు. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన రాధాకృష్ణన్ సేవలను, ఆశయాలు, ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం నేటి సమాజంలో ఉపాధ్యాయులు, విద్యార్థులపై ఎంతైనా ఉంది.

## అర్హులైన ప్రతీ రైతుకు

# రుణ మాఫీ సొమ్ము అందేలా చర్యలు

మొదటి పేజి తురువాయి..



వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి రైతు రుణ మాఫీ, ఆసరా ఫించన్, కారుణ్య నియామకాలు, ఇంటి పట్టాలు పంపిణీ, గృహాలక్ష్మి, జీవో 59 వంటి పలు అంశాలప మంత్రి తన్నీరు హరీష్ రావు, జిల్లా కలెక్టర్‌లకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, సిపిఓ రవీందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ ఈ విభాగం సూపరింటెండెంట్ పుష్పలత, తదితరులున్నారు.

# దివ్యాంగులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.. పిల్లలు దైవంతో సమానమని, వారి వైకల్యం బాధను కలిగించిన, వారిని దేవుడిచ్చిన వరంగానే భావించాలన్నారు. వైకల్యంతో ఉన్న పిల్లల తల్లిదండ్రులు ఎప్పటికైన వారు వైకల్యాన్ని జయిస్తారనే మనోధైర్యాన్ని కలిగి, పిల్లలకు కల్పించినప్పుడే మంచి ఫలితాలను సాధించగలుగుతారని అన్నారు. ధైర్యాన్ని మించింది మరోకటి ఉండదని, క్యాన్సర్ అనగానే భయపడే వారు, ఇప్పుడు అందిస్తున్న వైదనంయతో 60, 70 శాతం మంది బయటపడ్డవారు కూడా ఉన్నారని, దీనిని స్ఫూర్తిగా మనోధైర్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ దిశగా ప్రభుత్వం అండగా ఉంటు వారికి పూర్తి సహాయ సహకారాలను అందిస్తుందని తెలిపారు. జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్షా కరీంనగర్ వారి ఆధ్వర్యంలో అలీమ్ అండ్ కో ద్వారా సరఫరా చేయబడిన 28 రోలేటర్‌లు, ట్రై వీలర్ సైకిల్లు 4, ఎల్బో క్రచెస్ 10, 55 ఎంఎస్‌ఐడి కిట్‌లు, వీల్ చైర్‌లు 36, సిపి వీల్ చైర్లు 31, సుగమ్య కెన్‌లు 10, వినికిడి పరికరాలు 37 మొత్తం 211 ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్‌రావు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రావు, డిడబ్ల్యూఓ సరస్వతి, విద్యాశాఖ అధికారులు ఆంజనేయులు, కార్పొరేటర్, ఇతర అధికారులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సదరం స్లాట్.. పరేషాన్..

మొదటి పేజీ తరువాయి

దీంతో అర్హులైన తమకు నెలల తరబడి స్లాట్ బుకింగ్ చేసుకునే అవకాశం దక్కడం లేదని పలువురు దివ్యాంగులు వాపోతున్నారు. ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా 50వేల మంది దివ్యాంగులకు ప్రతినెల రూ.15కోట్ల 8లక్షలు ఆసరా పింఛన్లు ప్రభుత్వం అందిస్తోంది. అయినప్పటికీ వందల సంఖ్యలో దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ల కోసం వేచిచూస్తున్నారు.

## పది నిముషాల వ్యవధిలోనే..

దివా ్యంగులకు వివిధ ప్రభుత్వ పథకాలు వర్తింపజేసేందుకు ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సదరం శిబిరాలను నిర్వహిస్తోంది. ఇందుకు శిబిరాలు నిర్వహించే తేదీలను ముందుగానే ప్రకటిస్తోంది. శిబిరాలకు హాజరయే ్య దివ్యాంగులు మీ సేవా కేంద్రాలలో సంబంధిత సర్టిఫికెట్లు, పత్రాలను అప్‌లోడ్ చేస్తూ ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆరు రకాల దివ్యాంగ పరీక్షల కోసం ఒక్కో రకానికి ప్రతినెల 30 మందికి రెన్యువల్ కోసం కొత్తవారికి, మొత్తంగా నెలకు 360 మందికి సదరం సర్టిఫికెట్లు అందించేలా తేదీలు ప్రకటిస్తుంది. అయితే సదరం శిబిరాలకు స్లాట్ బుకింగ్ తేది ప్రకటించిన మరుసటిరోజు గంటల వ్యవధిలోనే స్లా ్లట్ ముగుస్తుండటంతో చాలా మంది అరు ్హలైన దివ్యాంగులు దరఖాస్తులు చేసుకోలేకపోతున్నారు. మధ్యవర్తులు కొందరు ముందే స్లా ్లట్ బుకింగ్ తేదీలు తెలుసుకొని దరఖాస్తులు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. దివ్యాంగశాతం తక్కువగా ఉన్న వారిపేరిట స్లాట్ బుకింగ్ చేసి సదరం ఇప్పించడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఫలితంగా నేరుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకుందామని మీ సేవ కేంద్రాలకు వెళ్లే అర్హులైన దివ్యాంగులకు స్లాట్ బుకింగ్ కాకపోవడంతో వెనుదిరుగుతున్నారు. నెలల తరబడి ఇదే పరిస్థితి ఎదురవుతుందని పలువురు దివ్యాంగులు వాపోతునా ్నరు.

## ముందుగా గుర్తిస్తే..

జిల్లాలో భవిత కేంద్రాలలో దివ్యాంగులకు వివిధ రకాల సేవలు అందిస్తుంటారు. ముందుగా ఆయా కేంద్రాల పరిధిలో సర్వే చేపట్టి దివ్యాంగులను గుర్తించి వారికి భవిత కేం ద్రాలలో స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ వంటి 21 రకాల సేవలు అందించడంతోపాటు విద ్యను కూడా బోధిస్తున్నారు. కొందరు ఇలాంటి వారికి సైతం సదరం సర్టిఫికెట్లు దక్కడం లేదన్న విమర్శలునా ్నయి. ఈ నేపథ్యంలో ఆయా భవిత కేంద్రాలపరిధిలో దివ్యాంగులను గుర్తించి వారితో స్లాట్ బుక్ చేయడం, టోకెన్ ఇవ్వడం చేస్తే అర్హులైన వారికి సదరం సర్టిఫికెట్లు అందే అవకాశం ఉంటుందన్న అభిప్రాయాలు వినిపిస్తునా ్నయి. అధికారులు ఈ దిశగా చర ్యలు తీసుకోవాలని పలువురు దివ్యాంగులు కోరుతున్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం

**- కార్పొరేట్ విద్యకు బిఆర్ఎస్ ప్రభుత్వం కసరత్తు**

**- మానకొండూరు ఎమ్మెల్యే, డా. రసమయి**

శంకరపట్నం, ప్రభాత వార్త:



సిఎం కేసీఆర్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిధులు విడుదల చేస్తున్నారని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ అన్నారు. శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో సోమవారం ఆయన అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన, నూతన గ్రామపంచాయతీ, భవనం మహిళా సమైక్య భవనం, ఆయుర్వేద వైద్యశాల భవనం, రజక కమ్యూనిటి, ఓపెన్ జిమ్ భవనం కోసం శంఖుస్థాపన చేశారు. అనంతరం చింతలపల్లె గ్రామంలో గ్రామ దేవత పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే రసమయికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి కులవృత్తులను కుల సంఘాలను అభివృద్ధి కోసం సిఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించాలని, రానున్న రోజుల్లో ప్రతి పేద కుటుంబాలకు, కార్పొరేట్ విద్యను అందించేందుకు సిఎం కేసీఆర్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మైపాల్, సర్పంచ్ పురం మండల అధ్యక్షుడు పల్లె సంజీవ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ ఏజెంట్ ఘరాన మోసం

**-విజిట్ వీసాలతో ఎడారి దేశాలకు**

**-ఒక్కొక్కరి నుంచి రూ.లక్ష వసూలు**

**-గడువు ముగియటంతో దిక్కుతోచని స్థితిలో భాధితులు**

**స్వస్థలాలకు తీసుకరావాలని బాధితులు**

పెగడపల్లి - ప్రభాతవార్త :



గడువు ముగియటంతో దిక్కుతోచని స్థితిలో భాధితులనుస్వస్థలాలకు తెప్పించాలని బాధితులు ప్రభాత వార్తతో సోమవారం ఫోన్‌లో మాట్లాడారు. ఉపాధిలేక ఉన్న ఊరును, కన్నవారిని, భార్య బిడ్డలను వదిలిపెట్టి ఏడారిబాట పడుతున్నవారిని గల్ఫ్ ఏజెంట్లు మోసాలు అగాధంలోకి నెట్టేస్తున్నాయి. ఏజెంట్ల మోసలతో గల్ఫ్ దేశంలో పడరాని కష్టాలను ఎదుర్కొంటున్నారు. అనేక దశాబ్దాల క్రితం బతుకు దెరువు కోసం మొదలైన గల్ఫ్ ప్రయాణం నేటికి కొనసాగుతుంది. యువకులకు స్థానికంగా ఉపాధి కాన రాక గల్ఫ్ దేశాల బారిన పడుతున్నారు. నేరుగా వెళ్లటం తెలియక ఏజెంట్లను ఆశ్రయి స్తున్నారు. ఏజెం ట్ల మాయ మాటలు నమ్మి అప్పు చేసి మోస పోతున్న సంఘ టనలు ఇం కా జరుగుతునే ఉ న్నాయి. గతంలో అనేక మంది ఏజెంట్లు వేలాది మందిని మోసం చేశారు. అమాయకులను మోసం చేసిన ఏజెంట్లు పరారీ అయ్యారు. కొందరి ఏజెం ట్లపై కేసూలు నమో దు చేసిన పోలీసులు ఆరెస్ట్ చేశారు. నకీలీ వీసాలతో ఇక్కడే నట్టేట ముంచే ఏజెంట్లు కొందరైతే, విజిట్ వీసాల తో ఏడారి దేశం పంపి మోసం చేసే ఏజెంట్లు మరికొందరు. ఎన్ని కష్టాలైన భరించి డబ్బులు సంపాదించాలనే ఆశతో వెళితే ఏజెంట్ల మోసాలకు గురై ఆర్థిక కష్టాలలో కూరుక పోతున్నారు. చేసిన అప్పుల తీర్చలేక ఆత్మహత్యలు చేసు కున్న అభాగ్యులు ఎందరో ఉన్నారు.

**మలేషియాలో చి క్కుకున్న 200 మంది తెలంగాణ వాసులు**

ఏకంగా 200 మందికి పైగా విజిట్ విసాలు ఇచ్చి ఆమాయకులను ఏజెంట్లు మోసం చేశారు. ఏజెంట్ మోసంతో మలేషియా దేశంలో ఆష్టాకష్టాలు పడుతున్నారు. కనీసం స్వంత గూటికి చేరుకోడానికి వీలు లేకుండా అపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు.

**ఒక్కొక్కరి దగ్గర రూ.80 వేయిల నుండి లక్ష వరకు తీసుకొని విజిట్ వీసాతో మోసం**

ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన వ్యక్తుల నుండి రూ.80 వేయిల నుండి లక్ష వరకు దొరికినంత ఏజెంట్లు వసూలు చేశారు. గత ఎనిమిది నెలల క్రితం మలేషియా దేశానికి విజిటింగ్ వీసా మీద దేశాలకు పంపారు. అక్కడికి వెళ్లాక అక్కడి వ్యక్తులు వచ్చి అందరిని పనిలో పెడుతారని, జీతంతో పాటు వసతి కల్పిస్తారని నమ్మబలికారు. మలేషియా దేశంలో ఆడుగు పెట్టాక తాము మోస పోయామని తెలుసుకొని కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. అక్కడ పని చేసిన జీతాలు కూడ ఇవ్వక ఇబ్బంది పెడుతున్నామని బాధితులు ప్రభాత వార్తకు తెలిపారు.

**చేతులెత్తేసిన గల్ఫ్ ఏజెంట్లు**

విజిట్ వీసాలతో మోసం చేసిన ఏజెంట్లను కలిసేందుకు బాధిత కుటుంబీకులు ఎంతగా ప్రయత్నం చేసినప్పటికి ఫలితం లేకుండా పోయింది. ఫోన్ చేస్తే ఎత్తటం లేదని బాధితులు వాపోతున్నారు. అప్పు చేసిన డబ్బులకు వడ్డీలు పెరుగుతున్నాయని ఏమిచేయాలో తెలియటం లేదని ఆందోళన చెందుతున్నారు.

**బాధితులను ఇంటికి తీసుకరావాలని ప్రభుత్వానికి వేడుకోలు**

మలేషియాలో చిక్కుకున్న బాధితులను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి మలేషియా ఉన్న ఇండియా ఎంబెస్సీ ద్వార బాధితులను ఇంటికి తీసుకరావాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

**స్వదేశానికి ప్రభుత్వం తీసుకెళ్లాలి**



నీను మలేషియా వచ్చి ఎనిమిది నెలలువుతుంది, చేసిన పనికి జీతాలు ఇవ్వలేదు. తినడానికి తిండి లేదు, తల వాల్చుకోవాటినికి గదులు లేవు. తెలంగాణ ప్రభుత్వం స్పందించి స్వదేశానికి తీసుకెళ్లాలని ప్రాధేయ పడుతున్నా..... కంబాల రమేష్, గ్రామం: మద్దులపల్లి, మండలం: పెగడపల్లి, జిల్లా : జగిత్యాల

# ఎల్లమ్మ దర్వాజ ప్రతిష్టలో పాల్గొన్న ప్రభుత్వ విప్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో గౌడ కులస్థులు నిర్మించు కొంటున్న రేణుక ఎల్లమ్మ ఆలయానికి సోమవారం దర్వాజ ప్రతిష్ట ఏర్పాటు చేయగా దీనికి ప్రభుత్వ విప్, హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, సర్పంచ్ మర్రి వరలక్ష్మి స్వామి, ఎంపిటిసి సంఘ స్వరూప, సమ్మయ్య తో పాటు గౌడ కులస్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రైతులకు స్వల్పకాలిక పంట రుణాల పంపిణీ

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల సింగిల్ విండో పరిధిలోని మల్యాల, బల్వంత పూర్, సర్వాపూర్, ముత్యంపేట గ్రామాలకు చెందిన రైతులకు సోమవారం రూ. 9 లక్షల 17 వేల స్వల్పకాలిక పంట రుణాలను చైర్మన్ ముత్యాల రామలింగా రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రామ్ లింగారెడ్డి మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్ రైతులు తీసుకున్నా పంట రుణాలను మాఫీ హామీ మేరకు ఆయా గ్రామాలకు చెందిన రైతులు రుణమాఫీ పొందడం వల్ల తిరిగి కొత్తగా పంట రుణాలను అందజేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మల్యాల కేడిసిసి బ్యాంక్ మేనేజర్ వెంకట నర్సయ్య, సూపర్‌వైజర్ సింగిల్ విండో డైరెక్టర్లు కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బేతల్లి ఇంద్రసేనా రెడ్డి, సీఈవో మిట్టపల్లి గోవర్ధన్ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



# పంట సాగుకు తెచ్చిన అప్పుల బాధ భరించలేక కౌలు రైతు ఆత్మహత్య

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన గరిగంటి రాజు (35) అనే యువ కౌలు రైతు పంట సాగు కోసం చేసిన అప్పుల బాధ భరించలేక ఆదివారం ఉదయం తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..... మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన గరిగంటి రాజు కొంత వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్న సమయంలో అప్పులు ఎక్కువై తీర్చలేని పరిస్థితుల్లో ఆదివారం తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జమ్మికుంట పట్టణ సిఐ బి. రమేష్ తెలిపారు. కాగా మృతుడి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో గ్రామస్థులు చందాలు వేసుకుని అంత్యక్రియలు నిర్వహించినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం నుండి అన్ని విధాల ఆదుకునేందుకు ప్రయత్నం చేస్తామని ఆ కుటుంబానికి అండగా ఉంటామని విలాసాగర్ గ్రామ సర్పంచ్ పింగళి రమాదేవి రమేష్ తెలిపారు.

# పురుగుల మంది తాగి వ్యక్తి ఆత్మహత్య

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



పురుగుల మంది తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇల్లందకుంట మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ఇల్లందకుంటకు చెందిన వొల్లల పద్మ, నరసయ్యల రెండవ కుమారుడు వొల్లాల కార్తీక్ పెళ్లి కావడం లేదని మనస్తాపం చెంది శనివారం రాత్రి సుమారు 11 గంట లకు పురుగుల మందు తాగగా అతనిని హుటాహటిన జమ్మికుంటలోని విజయ సాయి హాస్పటల్‌కు తీసుకెళ్లి చికిత్సను అందించటం జరిగిందని, అయినా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హనమకొండలోని ఏకశిల హాస్పటల్‌లో చేర్పించినా ఫలితం లేకపోయిందని, అతడు చికిత్స పొందుతూ ఈనెల 4 సోమవారం ఉదయం 09-18 గంటలకు చనిపోయినాడని మృతుని తల్లి వొల్లల పద్మ పిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేశామని ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు.

# రాజకీయ స్వలాభానికే తెరపైకి కొత్త పథకాలు

మల్యాల, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు సమీపిస్తున్నందున రాజకీయ స్వలాభానికి దళిత బంధు, బిసి బంధు వంటి కొత్త పథకాలను తెరపైకి తీసుకువచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారని మల్యాల మండల కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ.... కేవలం రాజకీయ ప్రయోజనాలకే తప్ప ప్రజలకు ప్రయోజనాలను ఆశించింది కాదని వారు ఆరోపించారు. బిసి బంధకు రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 70 కోట్ల రూపాయలు మీ సేవల ద్వారా ప్రభుత్వంకు రాబడి వచ్చిందని, మల్యాల మండలంలో సుమారు 500 మంది దరఖాస్తు చేసుకుంటే కేవలం 47 మందికి మాత్రమే ఎంపిక చేశారని ఆరోపించారు. ప్రభుత్వం అర్హులైన వారందరికి దళిత బంధు, బిసి బంధు ప్రభుత్వం అందజేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మాజీ అద్యక్షులు వెలిమ లక్ష్మారెడ్డి, ఎస్‌సి సెల్ అధ్యక్షులు శనిగరపు తిరుపతి, బిసి సెల్ అధ్యక్షులు దిండు ప్రవీణ్, యువజన కాంగ్రెస్ నాయకులు కటకం వినయ్, దూడం రామాంజనేయులు, నల్ల తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# కోరుట్లలో భారీ వర్షం ..లోతట్టు ప్రాంతాల జలమయం

**6.5సెంటిమీటర్ల వర్షపాతం నమోదు**

**కోరుట్ల, ప్రభాతవార్త**

కోరుట్లలో ఆదివారం రాత్రి నుండి ఎడతెరపి లేకుండా 6.5సెంటిమీటర్ల భారీ వర్షం కురిసింది. ఈ వర్షంతో లోతట్టు ప్రాంతాలైన ముత్యాల వాడ, గోవిందగిరి కాలనీ, ప్రకాశంరోడ్ ఏరియాల్లో రోడ్లపై వరద నీరు ప్రవహించడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పట్టణంలోని ముత్యాల వాడలో వరద నీటిలో కారు ఇరుక్కుపోగా అప్రమత్తంగా కాలనీ వాసులు కారులో ఉన్న వ్యక్తులను బయటకు తీశారు. భారీ వర్షాలతో కోరుట్ల పూల్‌వాగు ప్రమాదకరంగా ప్రవహించింది. వాగు పరిసర ప్రాంతాల్లో అంబేద్కర్‌నగర్, సంగెం రోడ్డు ప్రాంతాల్లోని ఇండ్లలోని వరద నీరు చేరింది.

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కమిషనర్ రాజేశ్వర్ పట్టణంలో ఆదివారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమ య్యాయని, సోమవారం రాత్రి సైతం వర్షాలు పడే అవకాశాలున్నాయని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ తెలిపారు. పట్టణంలో శిథిలావస్థలో గల భవనాల్లో నివసించే ప్రజలు వారి ఇండ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. వార్డుల నందు కూలిపోయే దశలో గల ఇండ్లను, మట్టి గోడలు గల ఇండ్లను గుర్తించి ప్రజలకు ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ప్రమాదాలు ఉండుటకు ముందుగానే మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు సమాచారం అందించాలన్నారు.



**లోతట్టు ప్రాంతాల్లో జువ్వాడి పర్యటన**

కోరుట్ల పట్టణంలో రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాలకు జలమయమైన లోతట్టు ప్రాంతాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడికృష్ణారావు పర్యటించారు. ప్రతి సారి వర్షాలకు రోడ్లన్నీ జలమయమవుతున్నాయని పట్టణ ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పెద్దలు దీనిపై సమీక్ష నిర్వహించి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూడాలన్నారు. ప్రజలు అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని సూచించారు. ఆయన వెంట నాయకులు తుపాకుల భాజన్న, రిజ్వాన్, విజయ్, బారీ తదితరులున్నారు.

# బీజేపీ మద్దతుతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఏర్పాటు

**-మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు**

**కోనరావుపేట,ప్రభాతవార్త**



బీజేపీ మద్దతుతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు అన్నారు. సోమవారం కోనరావుపేట మండలం తన స్వంత గ్రామమైనా నాగారంలో బీజేపీ నాయకులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో తనయుడు డాక్టర్ వికాస్‌రావు కోడలు దీపలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టగా, దానికి పూర్తి మద్దతును బీజేపీ పార్టీ ప్రకటించడంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఒక వేళ కాంగ్రెస్ పార్టీ బిల్లును ప్రవేశపెట్టకపోయిన, బీజేపీ పార్టీ అధికారంలోకి రాగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చేవారమన్నారు. మూడో సారి కూడా దేశ ప్రధానిగా ప్రజలు నరేంద్ర మోడీ ఎన్నుకుంటారని అన్నారు. ఎవరికి తెలియనవి త్వరలోనే ఒక పుస్తక రూపంలో ప్రత్యేక తెలంగాణ పోరాటాలను తీసుకవస్తానని అన్నారు. అప్పటి మంత్రి సుష్మా స్వరాజ్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చోసం ఎన్నో సారు కంటతడి పెట్టుకున్న సందర్భాలు న్నాయన్నారు. తెలంగాణ యువత ఆత్మహత్యలు చేసుకోవద్దని, తెలంగాణ కోసం బతకాలనీ ఆమె లోక్ సభలో ఎన్నోసార్లు చెప్పారని గుర్తు చేశారు. విద్యాసాగర్‌రావు తనయుడు ఎమ్మెల్యేగా నిలబడుతున్నాడని, కానీ నాగురించి అలా ఎవరు చేప్పే అవకాశం నాకు కలుగలేదన్నారు. కార్యకర్తల బలంతోనే ఈ స్థాయిలో ఉన్నానన్నారు. అనంతరం వికాస్‌రావు మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో రానున్న రోజుల్లో కాషయ జెండా ఎగురవేయాలన్నారు. సబ్కా సాత్, సబ్కా వికాస్ అనే మోడీ నినాదంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కళాకారుడిని పరామర్శ..**

నాగారం గ్రామానికి చెందని కీసరి నర్సింగం అనే కళాకారుడు అనారోగ్యంతో మంచం పట్టగా, అతని కుటుంబానికి వెళ్లి మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను కీసరి నర్సింగం ఆరోగ్య పరిస్థితి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలనీ నర్సింగంకు ఎలాంటి సవటుస్య ఉండదని భరోసా కల్పించారు.

## గ్రామాలాభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యం

**కోనరావుపేట,ప్రభాతవార్త**



బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలోనే గ్రామాలాభివృద్ధి సాధ్యమవుతుందనీ రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. సోమవారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో రూ.20 లక్షలతోట నిర్మించి నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తండాలు అన్ని గ్రామాల్లో అభివృద్ధి సాధించాలనే ఉద్దేశ్యంతోనే వాటిని గ్రామ పంచాయతీలుగా సీఎం కేసీఆర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమాలతో గ్రామాల రూప రేఖలు పూర్తిగా మారిపోయాని అన్నారు. మండలంలో సుమారు రూ.5 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. 28 గ్రామ పంచాయతీలకు 22 నూతన గ్రామ పంచాయతీ భవనాలను మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. మీకు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పుల దేవలక్ష్మి, ఎంపీటీసీ కాశవేణి మమత, ఉపసర్పంచ్ ఎరవెల్లి నాగరాజు, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్యయాదవ్, సీనీయర్ నాయకులు రాఘవరెడ్డి, మాహేశ్‌యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ మహేష్‌యాదవ్,ఎంపీడీవో రామకృష్ణ, కార్యదర్శి అభిలాష్, నాయకులు, కార్యకర్తలు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక

**మల్యాల, ప్రభాత వార్త:**

సెప్టెంబర్ ఐదున ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో మల్యాల మండలం చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు ఎంపికైనట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు జడ్పి హైస్కూల్ హెచ్ఎం రాజా గోవిందా రెడ్డి, బాలికల హైస్కూల్ హెచ్ఎం జ్యోతి, రామన్న పేట జడ్పి హైస్కూల్ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి నాగయ్య లు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు ఆయన వివరించారు.

## సహకార సంఘం ద్వారా కామన్ సర్వీస్ సేవలు

**-సహకార సంఘం అధ్యక్షులు రమణరావు**

**పెగడపల్లి – ప్రభాతవార్త :**

రైతుల అభివృద్ధి కోసం సహకార సంఘాలు కృషి చేస్తున్నాయాని పెగడపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు వోరుగంటి రమణరావు అన్నారు. సోమవారం సహకార సంఘం అవరణలో విలేకరుల సమావేశంలో రమణరావు మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా కామన్ సర్వీస్ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. కామన్ సర్వీస్ కేంద్రాలలో మీ సేవ ద్వారా అందే సేవలు అందుతాయన్నారు కులం, నివాసం, ఆదాయం, పహణీలు, రైల్వే, విమాన టికెట్లు బుక్ చేస్తారన్నారు. ఆసరా పింఛను డబ్బులు తీసుకోవచ్చన్నారు. రూ.10 వేయిల వరకు రైతులు విత్డ్రా చేసుకోవచ్చన్నారు. ఈ సేవలు ఈ నెల 11 తేది నుండి అందు బాటులోకి వస్తాయని సహకార సంఘ పరిధిలో ఉన్న రైతులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.సిఈవో తడకమడ్ల గోపాల్‌రెడ్డి, సిబ్బంది అనీల్, హైమద్, అంజనేయులు, నాయకులు కోరుకంటి రాజేశ్వర్ రావు, బొమ్మెన స్వామి, మడిగల తిరుపతి, బోగ లక్ష్మీనారయణ తదితరులు ఉన్నారు.

# కోరుట్ల వార్త

## ఆరెకటికె సంఘ నూతన భవనం ప్రారంభం

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని ఆరెకటికె సంఘ నూతన భవనాన్ని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్‌లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అన్ని కుల సంఘాల సంక్షేమానికి, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, కౌన్సిలర్ గుండోజి శ్రీనివాస్, సంఘ అధ్యక్షుడు గొడికె అశోక్, సంఘ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## శివాలయ నిర్మాణ భూమిపూజలో జువ్వాడి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



పట్టణంలోని అర్బన్ కాలనీలో శివాలయం నిర్మాణానికి భూమిపూజ సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ముగ్గు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొనగా, కమిటీ పక్షాన సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలువేరి అర్జున్, తుపాకుల భాజన్న, చిలువేరి విజయ్, అర్బన్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## కర్ణాటక ఎమ్మెల్యేను కలిసిన జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల, ప్రభాతవార్త**

నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులుగా గాంధీ భవన్‌కు వచ్చిన కర్ణాటక ఎమ్మెల్యే బిఎం. నాగరాజును కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు కలిశారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన అ ంశాలపై చర్చించినట్లు జువ్వాడి తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, పెరుమాండ్ల సత్యనారాయణ, కొమిరెడ్డి లింగారెడ్డి, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి, అంజిరెడ్డి, గూడ శ్రీకాంత్, పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## న్యాక్ అకాడమీలో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టణంలో లేబర్ కార్డు ఉండి, భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు న్యాక్ అకాడమీ ఆధ్వర్యంలో 15రోజుల పాటూ ఉచిత శిక్షణ తరగతుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జగిత్యాల అసిస్టెంట్ డైరెక్టర్ గోలి రమేష్ తెలిపారు. ఈ అకాడమీ ఆధ్వర్యంలో ఎల్రక్టీషియన్, ప్లంబర్, తాపీ మేస్త్రీ, పెయింటింగ్, వెల్డింగ్ విభాగాల్లో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. శిక్షణ సమయంలో కార్మికులకు మధ్యాహ్న భోజనం, యూనిఫారం, హెల్మెట్, నోటుబుక్, పెన్‌లతో పాటూ ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా రోజుకు రూ.3వందల స్టైఫండ్ చెల్లిస్తుందన్నారు. అభ్యర్థులు లేబర్‌కార్డు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం జిరాక్స్‌లు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో ఈ నెల 10న తేదిలోపు సమర్పించి, అడ్మిషన్లు పొందాలని సూచించారు.

# ప్రజా నాయకుడిగా కాదు ప్రజా సేవకుడిగా ఉన్నాను

**- మళ్లీ ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా....**
**- ప్రజా ఆశీర్వాద యాత్రలో మంత్రి కొప్పుల ఈశ్వర్**

వెల్గటూర్,ప్రభాతవార్త :



సిఎం కెసిఆర్ ప్రభుత్వ పాలనలో ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు నాయకుడిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి ఒక సేవకుడిలా పనిచేశానని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధినేత సిఎం కెసిఆర్ ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోసారి రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ప్రకటించడంతో సోమవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని జగదేవుపేట గ్రామంలో ప్రజా ఆశీర్వాద యాత్రను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రారంభించి,కుమ్మరిపెల్లి,వెల్గటూర్ వరకు చేపట్టారు.అంతకుముందు మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా వేదపండితులు మంత్రోచ్ఛరణలతో దంపతులను ఆశీర్వదించారు.క్రైస్తవ,ముస్లి మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ప్రజా ఆశీర్వాద యాత్రలో మంత్రి కొప్పుల మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం 9 ఏండ్ల కాలంలో గణనీయంగా అభివృద్ధిచెంది దేశానికి ఆదర్శంగా మారిందని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.40 ఏండ్లు పాలించిన కాంగ్రెస్,9 ఏండ్ల బిజెపి పాలనలతో ప్రజలకు ఏమి చేయలేదని,ఓట్ల కోసం మాయమాటలు చెప్పి గ్రామాల్లోకి వస్తే వారిని తరిమికొట్టాలన్నారు.ప్రజాసంక్షేమం,అభివృద్ధి కోసం సిఎం కెసిఆర్ 24 గంటల కరెంటు,రైతుభీమా,రైతుబంధు,సబ్సిడీపై విత్తనాలు,యూరియా,వికలాంగులకు,వృద్దులకు, ఒంటరి మహిళలకు,గొల్ల కురుమ,గొర్ల పెంపకం, గంగపుత్రలకు చేపపిల్లల పెంపకం, చెరువుల,ప్రాజెక్టుల నిర్మాణాలు, బిసిబంధు, దళితుల అభ్యున్నతికి దళితబంధు,అన్ని కులాల ఆర్థికంగా బలోపేతం చేయడానికి కెసిఆర్ ప్రభుత్వం ఎన్నో పథకాలు చేపట్టి అమలు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని కొనియాడారు.ధర్మపురి నియోజకవర్గంలో 30 వేల మందికి సిఎంఆర్ఎఫ్,30 వేల మందికి ఎల్వోసిలు దాదాపుగా 80 వేల కోట్లు నిధులు మంజూరు చేశామని,90 వేల మంది రైతులకు రైతుబంధు,7 వేల మంది వికలాంగులకు పించన్లు ఇస్తున్నామని,వీళ్లు అంత నా కుటుంబ సభ్యులే దాదాపు 1 లక్ష ఓట్లు నా జేబులో ఉన్నాయని మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.కెసిఆర్ నాయకత్వంలో 9 ఏండ్ల కాలంలో 70 ఏండ్ల అభివృద్ధి జరుగుతే మళ్లీ ప్రజలు ఆశీర్వదించి బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కడితే వచ్చే ఐదు ఏండ్లలో రాష్ట్రంలోని గ్రామాల్ని అద్దంలా తీర్చిదిద్దుతామని మంత్రి కొప్పుల హామీ ఇచ్చారు.మరోసారి తనను గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు.అంతకుముందు జగదేవుపేట గ్రామంలో వివిధ పార్టీల నుంచి 300 మంది యువకులు మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బిఆర్ఎస్‌పార్టీలో చేరారు. జగదేవుపేట్,కుమ్మరిపెల్లి గ్రామాల్లో ప్రభుత్వం ద్వారా మంజూరైన సిసిరోడ్లు,కుల సంఘ భవనాలు మన ఊరు మన బడి,జగదేవుపేట వెల్గటూర్ గ్రామాల వాగుపై ఉన్న బ్రిడ్జిని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు వెంకటేష్‌నేత,జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంతసురేష్,డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్, సర్పంచ్‌లు గాగిరెడ్డి లింగమ్మరాజేశ్వర్‌రెడ్డి,కొప్పుల సాగర్,యంపిపి కూనమల్ల లక్ష్మిలింగయ్య, జెడ్పిటిసి సుధారాణిరామస్వామి,ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి,జగన్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,వెల్గటూర్ మండల అధ్యక్షులు రాంచందర్‌గౌడ్,ప్రధాన కార్యదర్శి జూపాక జుమార్,ఎండపల్లి పార్టీ అధ్యక్షుడు సింహాచలం మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏలేటి కృష్ణారెడ్డి,ఆయా గ్రామాల సర్పంచ్‌లు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## దీక్షిత న్యూరో సైకియాట్రీ హాస్పిటల్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



దీక్షిత హాస్పిటల్ ప్రారంభం జగిత్యాల పట్టణం జంబిగద్ద సమీపంలో దీక్షిత న్యూరో సైకియాట్రీ హాస్పిటల్‌ను సోమవారం జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ ప్రారంభించారు.అనంతరం ఆసుపత్రిలోని వివిధ విభాగాలను జిల్లా గ్రంథాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్‌గౌడ్,జిల్లా వైద్యాధికారి ఉప్పాల శ్రీధర్,ఐఎంఎ అధ్యక్షులు తాటిపాముల సురేష్‌కుమార్,డాక్టర్ అజయ్‌రెడ్డి,వివిధ విభాగాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నారాయణరెడ్డి,బొడ్ల జగదీష్ నిర్వాహకులు డాక్టర్ జి.సాకేత్‌రెడ్డి,బిగ్ జ్ఞానేశ్వర్,మురళి,కె.సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## పంచాయతీ భవన ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ పాటించని పాలకవర్గం

కోనరావుపేట,ప్రభాతవార్త

నూతన గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ పాటించకుండా తనను అవమానించారని ఎంపీపీ ఎదురుగుట్ల చంద్రయ్యగౌడ్ ఆరోపించారు. సోమవారం కోనరావుపేట మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సుద్దాల గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన ప్రారంభానికి తనకు సర్పంచ్ ఉప్పుల దేవలక్ష్మి, ఎంపీడీవో రామకృష్ణ, డీఈ భూమేశ్వర్‌లు తనకు సమాచారం ఇవ్వకుండా భవనం ప్రారంభమించడం ఎంతవరకు సమంజసమన్నారు. గతంలో కూడా అభివృద్ధి పనులకు తనకు సమాచారం ఇవ్వకుండానే పనులు ప్రారంభించారని ఆరోపించారు. ఇలాంటి ప్రొటోకాల్ వివాదాలు తలెత్తకుండా జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తానని అన్నారు. పాలకవర్గం తమకు సమాచారం అందించకపోయిన ఎంపీడీవో రామకృష్ణ తన అనుమతితోనే పంచాయతీ భవన ప్రారంభం ఏర్పాటు చేయాలన్నారు. ఎంపీడీవో పై తగు చర్యలు జిల్లా కలెక్టర్ తీసుకునే వరకు తాను ఉపేక్షించేది లేదని చంద్రయ్య గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు.

## బలగం మొగిలయ్య,కొమురమ్మ దంపతులకు ఘన సన్మానం

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో బలగం మూవీ క్లైమాక్స్‌లో పాటపాడిన మొగిలయ్య-కొమురమ్మ దంపతులను సర్పంచ్ మీసాల అంజయ్య,బేడ,బుడగ జంగాల కమీటి సభ్యులతో కలిసి సోమవారం ఆహ్వానించి సన్మానించి వారికి పది వేల చెక్కును అందజేశారు.గ్రామంలోని గ్రామస్తులు గ్రామ పంచాయతీకి చేరుకొని వారితో సెల్ఫీలు దిగారు.ఆ సందర్భంగా మొగిలయ్య మాట్లాడుతూ బేడ బుడగ జంగాలను గుర్తించి తమకు తగిన ప్రాధాన్యత కల్పించాలని బలగం సనిమా ద్వారా ఇంత పేరే సంపాదించడం జరిగిందని మొగిలయ్య అన్నారు.సీఎం కేసీఆర్ మమ్మల్మి గుర్తించి బేడ బుడగ జంగం కలాన్ని ఆదుకోవాని కోరారు.మా పిల్లల చదులవుల కోసం కృషి చేయాలని ,పేదలమైనా మాకు డబుల్ బెడ్ రూమ్ ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.సర్పంచ్ మీసాల అంజయ్యకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుజ్జులప్రణీత్ రెడ్డి,వార్డు సభ్యులు తూర్పాటి అజయ్,అల్వాల సంపత్,కిన్నెర సంపతి,యూత్ అద్యక్షులు కిన్నెర అంజి,ఇనుకొండ సంపత్,ఇనుకొండ నరేష్,ఓబుది శీను,ఇరునాల రమేష్,గంధం శీను,ఇనుకొండ సంపత్,టేకీ అంజి,గంధం సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## 25వేల డీఎస్సీ పోస్టు భర్తీ హామీని సీఎం నిలబెట్టుకోవాలి

**-జిల్లా ఎస్ఎస్‌యూఐ అధ్యక్షులు అనిల్**

కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ఎస్ఎస్‌యూఐ అధ్యక్షులు బల్మూరి వెంట్ పిలుపుమేరకు సోమవారం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మునిగంటి అనిల్ ఆధ్వర్యంలో నగరంలోని కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టగా ముఖ్యఅతిదిగా జిల్లా ఇంచార్జ్ ఎస్.వై.థామస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా 25వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలు ఉన్నాయని ప్రకటించి ఇప్పుడు కేవలం 5029 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని చెప్పి, నిరుద్యోగ యువతను మరోసారి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాడని, విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా బోధనా తరగతుల సంఖ్య ప్రకారం ఖాళీలను భర్తీ చేయాలని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను, ప్రైవేటు విద్యా వ్యవస్థకు ధీటుగా బలోపేతం చేయాలని ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ ఖాళీలను వెంటనే ప్రకటించి మెగా డిఎస్సీ ప్రమోషన్‌ల ఖాళీలను చూపించాలని జిల్లా ఎస్ఎస్‌యూఐ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌యూఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇమ్రాన్, రాంప్రసాద్, పర్వేజ్, అజ్మత్, సందీప్, అభిలాష్, అఖిల్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## జగిత్యాల బిజెపి అసెంబ్లీ అభ్యర్థిగా తిరుపతి ధరఖాస్తు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల అసెంబ్లీ స్థానంలో బిజెపి అభ్యర్థిగా తాను పోటీ చేయడానికి సిద్దంగా ఉన్నానని పడాల తిరుపతి హైదరాబాద్‌లోని బిజెపి కార్యాలయంలో ధరఖాస్తు చేశారు.సోమవారం రాష్ట్ర బిజెపి కార్యాలయంలో ఎమ్మెల్యే టికెట్‌ను ఆశిస్తూ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పడాల తిరుపతి తన అప్లికేషన్ సమర్పించారు.ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ బిజెపిలో చేరిన నాటి నుంచి ప్రజల మధ్యలో ఉంటూ బిజెపి లక్ష్యాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలకు చేరువలో ఉన్నానన్నారు.బిజెపి రాష్ట్ర పార్టీ తన ధరఖాస్తును పరిశీలించి పోటీకి అవకాశం ఇస్తే విజయం సాధించేందుకు అందరి సహకారంతో కృషి చేస్తానని తిరుపతి పేర్కొన్నారు.ఆయన వెంట రాయికల్,బీర్‌పూర్ మండల అధ్యక్షులు అన్నవేణి వేణు,మాడ జనార్ధన్‌తో పాటు పలువురు ఉన్నారు.

## అన్యాక్రాంతమైన స్మశానవాటిక భూమిపై ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



హిందూ వాహిని ఆధ్వర్యంలో సోమవారం స్థానిక జగిత్యాల సంబంధించిన గొల్లపల్లి రోడ్డులో మోతె శివారుకు ఉన్నటువంటి 557 సర్వే నెంబర్ గల 2.30 ఎ.గు హిందూ స్మశానవాటిక అన్యాక్రాంతం అవుతుందని ప్రస్తుతం బౌండరీ 15 గుంటల నుంచి 20 గుంటలే ఉండడం ఇట్టి విషయమై ప్రజావాణిలో కలెక్టర్‌ను కలవడం జరిగింది.ఈ విషయానికి సానూకలంగా స్పందించారు.దీని విషయమై అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.557 సర్వే నెంబర్‌లో ఉన్నటువంటి 2.30 ఎ.గుంటలు హిందూ స్మశానవాటిక స్థలాన్ని తిరిగి ఏర్పాటు చేసి ఇవ్వాలని,హిందూ వాహిని ప్రాంత సంపర్గ సహ ప్రముఖ వేముల సంతోష్ కోరారు.ఈ కార్యక్రమంలో హిందూవాహిని కమిటీ సభ్యులు విష్ణు,సాయి,రవీంధర్,వికాస్ పాల్గొన్నారు.

## ఉదయ్ స్టాలిన్ దిష్టిబొమ్మ దహనం

ధర్మపురి,ప్రభాతవార్త :



సనాతన ధర్మం గురించి తమిళనాడు మంత్రి ఉదయ్ స్టాలిన్ మాట్లాడిన వాక్యాల పట్ల ధర్మపురి హిందూ ఐక్య వేదిక సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంత్రి దిష్టిబొమ్మను సోమవారం దహనం చేశారు.ఈ సందర్భంగా హిందూ ఐక్యవేదిక బాధ్యులు మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మాన్ని ఎవరు విమర్శించినా ఊరుకునేది లేదని హెచ్చరించారు.గతంలో మొగలాయిలు,బ్రిటిష్ వాళ్లు హిందూ సనాతన ధర్మాన్ని దెబ్బతీయాలని ప్రయత్నించినా,వారే కాలగర్భంలో కలిసిపో యారని,అలాంటిది ఉదయ్ స్టాలిన్‌తో సాధ్యం అవుతుందా అని ఎద్దేవా చేశారు.సనాతన ధర్మానికి వ్యతిరేకంగా ఎవరు వ్యవహరించినా కాలగర్భంలో కలిసిపోక తప్పదని హెచ్చరించారు.

# డివిజన్‌లో ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షం

**- చెరువులను తలపించిన పలు గ్రామాలు, వార్డులు**

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**

గత రెండు రోజుల నుండి భారీ వర్షాల కారణంగా మెట్‌పల్లి డివిజన్ కేంద్రంలోని మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లో వాగులు, వంకలు, చెరువులు, కుంటలు వర్షపు నీటితో నిండిపోయాయి. అలాగే చెరువులు మత్త డితో పొంగుతూ రోడ్లపై పైకి ప్రవహిస్తున్నాయి. ఇట్టి వర్షపు నీటి ప్రవాహం రోడ్లపైకి చేరడంతో రోడ్లు కోతకు గురికాగా, చెరువులు మత్తడితో ప్రవహించగా బ్రిడ్జిలు, రోడ్లు తెగి రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. భారీ వర్షాల కారణంగా వీస్తున్న ఈదురు గాలులకు రోడ్ల పక్కన గల చెట్లు విరిగి రోడ్లపై పడడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. కొన్ని గ్రామాల్లో చెరువులు మత్తడితో రోడ్లపై ప్రవహించడంతో రోడ్లు తెగి కొన్ని గ్రామాల రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే భారీ వర్షపు నీటి ప్రవాహానికి పంట పొలాలు నీట మునిగగా, విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్‌ఫార్మర్లు అస్థవ్యస్థమయ్యాయి. మెట్‌పల్లి పట్టణంలోని మార్కెట్‌రోడ్, చైతన్యనగర్, ఆదర్శనగర్, బ్రూక్లిన్ స్కూల్ ఏరియా, సాయికృష్ణ థియేటర్ వెనుక గల ప్రాంతాలలో కొన్ని చోట్ల డ్రైనేజిలు వర్షపు నీటితో నిండి రోడ్లపై ప్రవహించడంతో రోడ్లు చెరువులను తలపించాయి. అలాగే కొన్ని లోతట్టు ప్రాంతాల్లో వర్షపు వరదనీరు డ్రైనేజి నీరుతో కలిసి రోడ్లపై చెరువుల ప్రవహించి ఇళ్ళల్లోకి ప్రవహించగా ఇళ్ళలోని వస్తువులు, సామాగ్రి మురికి నీటితో తడిసిపోగా పాములు, కప్పలు ప్రవేశించగా పట్టణ ప్రజలు భయందోళనకు గురవుతున్నారు.

## వర్షపు నీటితో జలమయమైన పలు వార్డులు, రోడ్లు

**-పరిశీలించిన మున్సిపల్ కమీషనర్**

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం నేపథ్యంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్, మున్సిపల్ కమీషనర్ రాణవేని సుజాత సత్యనారాయణ ఆదేశాల మేరకు వర్షపు వరద నీరు చేరిన పట్టణంలోని పలువార్డులను, ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మున్సిపల్ కమీషనర్ సోమవారం పరిశీలించారు. ఈ మేరకు కమీషనర్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో వర్షపు నీరు చేరినందున మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందితో వర్షపు నీటిని బయటకు పంపించారు. అలాగే పలు వార్డులలో డ్రైనేజీలో వర్షపు నీరు ఓవర్ ఫ్లోగా ప్రవహించి బయటకు రావడంతో పారిశుద్ధ్య సిబ్బందితో మురికి కాలువలను చెత్తను తొలగింపజేశారు. ఎక్కడైనా వర్షపు నీరు అగినట్లయితే మున్సిపల్ కార్యాలయానికి సమాచారం అందిస్తే పారిశుద్ధ్య సిబ్బందిచే వర్షపు నీటిని తొలగించే చర్యలు చేపడతామని



తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ముజీబ్, నర్సయ్య, పారిశుద్ధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో భారీ చేరికలు

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి నాయకులు, మహిళలు గులాబీ గూటిలో చేరారు. వీరిలో వార్డు మెంబర్లు శనిగారపు జయ - రాజయ్య, తూండ్ల లావణ్య, నాయకులు దర్శనాల సారయ్య, పెద్ద గట్టయ్య, రాజయ్య, అందే మధునయ్య, ఆరెపల్లి పోచాలు, చిరుకొండ తిరుపతి, తాండ్ర రాయమల్లు, చిలుముల మొండయ్య, పాల సాయిలు, తాండ్ర రాజయ్య, కొలగాని రాములు, పాల రాజయ్య, మారపెల్లి భూమయ్య, తాండ్ర మహేష్, బొడ్డుపల్లి కుమార్, మహిళలు చిరుకొండ మల్లమ్మ, పాల రాధ, దర్శనాల ఎల్లమ్మ, తాండ్ర ఎల్లమ్మ, శనిగారపు రాజమ్మ, దర్శనాల స్వరూప, బర్ల రాజేశ్వరి, పాల రమా, రాచర్ల లక్ష్మీ, మారపెల్లి పుష్ప, చిలుముల మనెమ్మ, కొలగాని మల్లీశ్వరి, రదారాపు పెద్ద కొంరక్క, మ్యాదరి రాజేశ్వరి, మంతెన రమక్క, బొడిగె రాజమ్మ, తూండ్ల రాజమ్మ, మంతెన ప్రమీల, పాల పోచమ్మలకు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కండువా కప్పి భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్)లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులను చూసి పార్టీలోకి కార్యకర్తలు వస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రైతు సమితి మండల కో ఆర్డినేటర్ నిదానపురం దేవయ్య, ఎంపిటిసి మాదాసు సువర్ణ చంద్రు, ఉపసర్పంచ్ సుదాటి కరుణాకర్‌రావు, గ్రామశాఖ అధ్యక్షుడు సారంగపాణి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, బర్ల తిరుపతి, సాంబరావు, దర్శనాల రాజనర్సు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా గంధ్యాడపు శ్రీనివాస్



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

ఉపాధ్యాయ వృత్తి నిబద్ధత, అంకితభావం, చిత్తశుద్ధి, విద్యార్థులలో క్రమశిక్షణ అలవర్చిన గంభీరావుపేట మండల కేంద్రంలోని ముస్తాఫానగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు గంధ్యాడపు శ్రీనివాస్ సోమవారం జిల్లా ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎంపికయ్యారు. వీరితో పాటు మండలానికి చెందిన మరో ముగ్గురు ఉపాధ్యాయులైన జి. రవీందర్, పి. నారాయణ, ఆర్. రామచంద్రంలు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల మండలానికి చెందిన పలువురు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

## పురిటి నొప్పుల మహిళకు 108 సిబ్బంది డెలివరీ

**-పండంటి మగ బిడ్డతో తల్లి బిడ్డలు క్షేమం**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

పురిటి నొప్పులతో అవస్థ పడుతున్న ఓ మహిళకు 108 సిబ్బంది డెలివరీ చేసిన సంఘటన సోమవారం గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని జగదాంబతండాకు చెందిన లతకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు తక్షణం 108 అంబులెన్స్‌కు సమాచారమందించారు. వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి ఈఎంటీ సత్తయ్య, నార్మల్ డెలివరీ నిర్వహించగా, మహిళ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లి, బిడ్డలను జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. అక్కడ వారిని పరిక్షించిన వైద్యులు తల్లి, బిడ్డలు క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. అత్యవసర సమయంలో ఆదుకున్న 108 అంబులెన్స్ ఈఎంటీ సత్తయ్య, పైలట్ రాములును కుటుంబ సభ్యులు, వైద్యాధికారులు ఈ సందర్భంగా అభినందించారు.

## రేషన్ బియ్యం పక్కదారి

**-కేంద్రమంత్రికి ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు రవీందర్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లాలో పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం గురించి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి సోమవారం ఫిర్యాదు చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు ముదిగంటి రవీందర్‌రెడ్డి. రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి జగిత్యాల జిల్లాలో జరుగుతున్న రేషన్ బియ్యం అక్రమ దందాపై ఫిర్యాదు చేశారు. నిరుపేదల కోసం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్న పట్టించుకోని సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు, నాచుపల్లి గోదాంలో రెండు లారీల అక్రమ రేషన్ బియ్యం దొరకగా పట్టించుకోని సివిల్ సప్లై అధికారులు జిల్లాలో విచ్చలవిడిగా రేషన్‌బియ్యం దందా నడుస్తుందన్నారు. కిషన్‌రెడ్డి ఈ విషయం మీద జగిత్యాల జిల్లా కలెక్టర్, సివిల్ సప్లై అధికారులతో మాట్లాడారు. వారితో పాటు బిజెపి సీనియర్ నాయకులు ఎసిఎస్ రాజు, సిపెల్లి రవీందర్, లింగంపేట శ్రీనివాస్, కౌన్సిలర్ గుర్రం రాము, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్‌ను ప్రారంభించిన డా.కల్వకుంట్ల సంజయ్

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**



మెట్‌పల్లి పట్టణంలోని వెల్లుల్ల రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్‌ను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తనయుడు, బిఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రముఖ వైద్యుడు డా.కల్వకుంట్ల సంజయ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్స్‌ట్రక్షన్ యాజమాన్యానికి డా.సంజయ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, కౌన్సిలర్లు మన్నెఖాన్, పురుషోత్తం, కిషోర్, వనజ శ్రీనివాస్, మాజీ ఎంపిపి తోగిటి అంజయ్య, టిపిఎస్ రాజేంద్రప్రసాద్, ఇంజనీర్ బిజ్జారపు శివచరణ్, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**



మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక తహసీల్దార్ జాహిద్ పాషా అన్నారు. రైతులు తమ పంట పొలాల్లో ఉన్న విద్యుత్ మోటార్ల దగ్గరికి వెళ్ళవద్దని ఆయన సూచిం చారు. వర్షంలో బయటకు వెళ్ళవద్దని పిడుగుపాటుకు గురికావద్దని ఆయన హెచ్చరించారు. రానున్న రెండు రోజుల పాటు మండంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అత్యవసరమైతేనే బయటికి వెళ్లాలని ఆయన ప్రజలకు తెలియజేశారు.

## పొంగి ప్రవహిస్తున్న లింగన్నపేట వాగు

**- నిలిచిన రాకపోకలు**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



భారీ వర్షాలకు గంభీరావుపేట మండల కేంద్రంలోని లింగన్నపేట వాగు సోమవారం పొంగి ప్రవహిస్తుంది. నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు పరవళ్లు తొక్కి భారిగా వస్తున్న వరద ఉధృతికి లింగన్నపేట లో లేవల్ బ్రిడ్జిపై నుండి పొంగి ప్రవహిస్తుంది. సిద్దిపేట-కామారెడ్డి ప్రధాన రహదారియున లింగన్నపేట వాగు ఉధృతికి మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయాయి. సిద్దిపేట, సిరిసిల్ల డిపోలకు చెందిన ఆర్‌టీసీ బస్సులు కోరుట్లపేట-మల్లారెడ్డిపేటల మీదుగా తిరిగిపోవల్సిన పరిస్థితి నెలకొంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారి వర్షానికి గంట గంటకు వరద ఉధృతి పెరుగుతుండడంతో వాగుకు అడ్డంగా భారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసులు బందో బస్తు నిర్వహిస్తున్నారు. స్థానిక ఎస్సై మహేష్‌తో పాటు మండల అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు నీటి ఉధృతిని పరిశీలిస్తున్నారు.

# గొల్ల కురుమల ఆత్మ గౌరవాన్ని నిలిపింది సిఎం కెసిఆర్

**- ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణలో గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ ద్వారా జీవనోపాధి కల్పించి, వారి ఆత్మ గౌరవాన్ని నిలిపింది సిఎం కెసిఆర్ అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం గోదావరిఖని పట్టణంలోని తిలక్ నగర్‌లో అఖిల భారత యాదవ మహాసభ దశాబ్ధి ఉత్స వాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. గత పాలకుల ఎవరూ చేయని విధంగా గొల్ల కురుమలకు జీవనోపాధికై వారి ఆత ్మ గౌరవం నిలిపేలా గొర్రెల పంపిణీ చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని అన్నారు. గ్రామంలోని ప్రతీ సొసైటీకి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సిఎం కెసిఆర్ గొర్రెల పంపిణీ చేసి, వారికి ఆర్థిక చేయూతను అందించారని చెప్పారు. మన కోసం, మన సంక్షేమం కోసం పని చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఆశీర్వాదం అందించాలని, కెసిఆర్ రుణం తీర్చుకోవాలని, హ్యాట్రిక్ సిఎంగా కెసిఆర్‌ను గెలిపించాలని అన్నారు. రామగుండం నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీకి మద్ధతుగా నిలవాలని, రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని



అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గుంపుల ఓదెలు యాదవ్, కార్పొరేటర్ అడ్డాల స్వరూప రామస్వామి, బాలరాజ్‌కుమార్, సంఘం నాయకులు మల్లేష్ యాదవ్, రమ్య యాదవ్, జనగాల బాబు

## మున్నూరు కాపు యువజన సంఘం ఎన్నిక

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణ మున్నూరు కాపు యువజన సంఘం అధ్యక్ష కార్యవర్గాని సోమవారం పంక్షన్ హాల్‌లో ఏకగ్రీవంగా ఎనుకున్నారు.అడక్ కమిటి అధ్యక్షుడు ఓజ్జల అగ్గి రాములు అధ్వర్యంలో అధ్యక్ష కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎనుకున్నారు. అధ్యక్షుడిగా గుజ్జం శ్రీనివాస్ పటేల్,ప్రధాన కార్యదర్శిగా సంగెం భాను పటేల్, ఉపాధ్యాక్షులు బల్యాల శ్రీకాంత్, బైరి మధు, కూస శ్రావణ్, బల్యాల జనార్ధన్ , కోశాధికారి దూమల రంజిత్, కార్యదర్శులు కొట్టె భాను,సుంకరి సాయి,కాశెట్టి అనిల్, పసుల నాగరాజు, దుమాల రవి, కార్య నిర్వహణ కార్యదర్శులు అయిలి అనిల్ ,పోకల ప్రసాద్, కొట్టె పృధ్వీ ,కిషన్, సంయుక్త కార్యదర్శులు కముటం మధు, దుమాల శేఖర్, సాగాల జీవన్, గడ్డం దీపక్, నంది కిరణ్, ప్రచార కార్యదర్శులు దుమాల సాయితేజ్, సుంకరి బాలకిషన్,అధికారి ప్రతినిధి పోకల సాయికుమార్, కార్యవర్గ సభ్యులు నాగరాజు, దుమాల రమేష్, సుతారి మహేష్, గడ్డ కిషన్, కాశెట్టి అంజనేయిలు, కుల్ల విజయ్, గోస్కుల మహేష్, బాల్యాల విక్రమ్, అయిలి రాకేష్, ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ హడ్‌కమిటి కన్వీనర్ అగ్గి రాములు, జిల్లా ప్రెసిండెంట్ శ్రీకాంత్ కౌన్సిలర్ కల్లూరి రాజు యువజన సంఘం అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎనుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.నాపై నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సమస్యల పరిష్కరినికి కృషి చేస్తానాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్లూరి మధు, అకుల చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారుల అభివృద్ధికై స్వానిది సమృద్ధి క్యాంప్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



వీధి వ్యాపారుల అభివృద్ధికై స్వానిది సమృద్ధి క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని ఎస్‌బిఐ మేనేజర్ వీరాంజనేయిలు అన్నారు.సోమవారం ఎస్‌బిఐ బ్యాంక్‌లో పట్టణ ప్రగతి విధి విక్రయదారులకు స్వనిధి సమృద్ధి క్యాంప్స్ కార్యక్రమం మోప్మా అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌బిఐ మేనేజర్ మాట్లాడుతూ వీధి వ్యాపారులకు డిజిటల్ లావాదేవిలపై డిజిటల్ లావాదేవిలపై వీధి వ్యాపారుల రుణాలపై అవగాన కల్పించడం జరిగిందని అన్నారు.వీధి వ్యాపారుల కుటుంబాల అభివృద్ధికై వీరికి సంబంధించిన స్కీమ్ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ఎం వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు డబ్బతో రైతు హాల్ చల్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో రైతు గడ్డి మందు డబ్బతో హాల్‌చల్ చేశాడు.సోమవారం ప్రజావాణిలో ముస్తాబాద్ మండలం నామపూర్ గ్రామానికి చెందిన మెట్ల లింగారెడ్డి రైతు గతంలో కేసిఆర్ వరి వేస్తే ఉరి అనడంతో కూరగాయ పంట వేసుకున్నడం జరిగిందని అన్నారు.కూరగాయల పంట వేస్తే సబ్సిడి ఇస్తా అని చెప్పి మండల అధికారులు సిబ్సిడి చెక్ వచ్చి మూడు నెలలు గడిచిన చెక్ ఇవ్వక పోడంతో కలెక్టరేట్‌లో అగ్రహం వ్యక్తం చేశాడు. ప్రజావాణిలో గడ్డి మందు డబ్బతో నిరసన వ్యక్తం చేసిన రైతు సబ్సిడి డబ్బులు 4 లక్షలు రావాలి అని రైతు అన్నాడు.అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌కు మోర పెట్టుకున్నాడు.రైతు లింగరెడ్డిని పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తరిలించారు.

## ఆదర్శగ్రూప్ ఆధ్వర్యంలో కంటి ఆసుపత్రికి వ్యాన్ వితరణ

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త :



ఆదర్శ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ బూరుగు సత్యనారాయణగౌడ్ లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆసుపత్రికి స్కూల్ పిల్లల కంటి పరీక్షల నిమిత్తం వ్యాన్‌ను కంటి ఆసుపత్రికి రాష్ట్ర పౌరసరఫరాల మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యనారాయణగౌడ్‌ను అభినందించారు. అదేవిధంగా కంటి ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధిని అభినందించారు. అనంతరం సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ .. ఇది వరకే వచ్చి ఆసుపత్రిలో జరుగుతున్న కార్యక్రమాలకు ఆకర్షతుడిని అయ్యి తన వంతు సహకారంగా సామాజిక బాధ్యతతో ఈ వితరణ చేస్తున్నట్లుగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు ఏ.రాజశేఖర్, సుధగోని మాధవికృష్ణగౌడ్, గుగ్గిళ్ళ జయశ్రీశ్రీనివాస్, భూమగౌడ్, ట్రస్ట్ బోర్డు సభ్యులు కోల అన్నారెడ్డి, బొమ్మపవన్‌కుమార్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కేతిరెడ్డి..

తిమ్మాపూర్,ప్రభాత వార్త:


తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన దుండే మల్లేశం హెడ్ కానిస్టేబుల్ ఇటీవల కాకాతీయ కాలువలో పడి మృతి చెందిన విషయం విదతమే. సోమవారం వారి స్వగృహంలో దినకర్మ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించి వారి ప్రగాడ సానుభూతి తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అధైర్యపడవద్దని కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## పరవళ్లు తొక్కుతున్న నర్మాల ఎగువ మానేరు

**-నిలిచిన దుబ్బాక-కామారెడ్డి రాకపోకలు**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రెండు రోజులుగా కురుస్తున్న భారి వర్షాలకు గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు సోమవారం పొంగి పోర్లుతుంది. ఎగువన కురుస్తున్న భారి వర్షాలకు ప్రాజెక్టుకు ప్రాణధారమైన మెదక్ జిల్లా భూంపల్లి మండలం కూడెల్లి వాగు, నిజామాబాద్ జిల్లా మాచారెడ్డి మండలం పల్వంచ వాగులు ఉప్పొంగి ప్రవహించి వాటి ద్వారా వస్తున్న భారి వరద నీటితో ప్రాజెక్టు పూర్తి స్ధాయిలో నిండి రెండు మత్తడుల ద్వారా ప్రాజెక్టు పరవళ్లు తొక్కుతుంది. జులై చివరలో పది రోజుల పాటు కురిసిన భారి వర్షాలకు ప్రాజెక్టు వారం రోజుల పాటు పోంగిపోర్లగా, 40 రోజుల విరామ అనంతరం కురుస్తున్న భారి వర్షాలకు మళ్లీ మానేరు ప్రాజెకు పొంగి ప్రవహిస్తుంది. ప్రాజెక్టు రెండు మత్తడుల పైనుండి పొంగి పోర్లడంతో దుబ్బాక-కామారెడ్డి జిల్లా కేంద్రానికి బస్సుల రాకపోకలు నిలిచిపోయాయి. ప్రాజెక్టు ప్రధాన రహదారిపై భారికెడ్లను ఏర్పాటు చేసి పరిసరాలకు ఎవ్వరిని రానివ్వకుండా స్ధానిక ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు వరద నీటి ఉధృతిని పరిశీలిస్తున్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ ని గుర్తించి తిరిగి బాధితునికి అప్పగించిన ఎస్సై కటికే రవిప్రసాద్

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని లద్నాపూర్ గ్రామానికి చెందిన అటుకపురం రేశ్వంత్ యొక్క ఫోన్ ఎక్కడో పడిపోవడంతో రామగిరి పోలీసువారికి కంప్లైంట్ చేయగా పోలీసు వారు సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోన్‌ని గుర్తించి సోమవారం రామగిరి ఎస్సై కటికే రవి ప్రసాద్ బాధితునికి ఫోన్‌ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నా,దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని,ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశం అందరూ సద్వినియోగం చేసుకోగలరని చూచించారు.అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్,అనుమానిత వస్తువులు లేదా ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్ లో అప్పగించాలి,అంతేగాని అటువంటి వస్తువులు తమ దగ్గర ఉంచుకోవడం నేరం అని ఈ సందర్భంగా తెలిపారు.

## సింహ గర్జనను విజయవంతం చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఈ నెల 10న రాష్ట్ర రాజధానిలో తలపెట్టిన బీసీ సింహ గర్జనను విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ కంచర్ల రవిగౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు 60 సీట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. బీసీలంతా కలిసి రాజకీయ పార్టీ ప్రకటిస్తే, అగ్రకుల పార్టీలన్ని టులేట్ బోర్డు పెట్టుకునే పరిస్థితి ఏర్పడుతుందని ఎద్దేవ చేశారు. ఇప్పటికైన అన్ని పార్టీలు బీసీలకు 60 టికెట్లు కేటాయించాలని, లేనిపక్షంలో సింహ గర్జనలో రాజకీయ పార్టీ ఏర్పర్చుడానికి వెనుకడుగు వేయమన్నారు. సింహ గర్జనకు సిరిసిల్ల జిల్లా నుండి 5వేల మందిని తరలిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో జూనియర్ కళాశాల అధ్యక్షులు పాపగారి పవన్ కళ్యాణ్‌గౌడ్‌లతో పాటు నాయకులు సంకీర్తగౌడ్, నరేంద్ర, సాయికిరణ్, వివాంత్, అనీష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న క్షేత్రం.. భక్తజన సంద్రం

- శ్రావణ సోమవారం కావడంతో పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు
- భక్తుల రద్దీతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణాలు



**వేములవాడ ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయం సోమవారం భక్తజన సంద్రంగా మారింది. శ్రావణమాసం మూడవ సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. ఆలయంలోని క్యూలైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. భక్తులు ధర్మగుండం వద్ద పుణ్యస్నానాలు అచరించి క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. కళ్యాణ కట్టలో తలనీలలు సమర్పించుకున్నారు. ఆర్జిత సేవలైన స్వామివారి నిత్య కళ్యాణం, సత్యనారాయణ వ్రతాలు, కోడెమొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనానికి దాదాపు ఐదుగంటల సమయం పట్టింది. బారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు స్వామివారి దర్శనం కోసం భక్తులు తీరారు. దాదాపు 50 వేల పై చిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులుఅన్ని ఏర్పాట్లు చేశారు.

# ఓబీసీ రిజర్వేషన్‌ను కట్టుదిట్టంగా అమలు చేయాలి

- జాతీయ బీసీ కమీషన్ చైర్ పర్సన్ హన్స్‌రాజ్ గంగారాం ఆహిర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఓబిసి రిజర్వేషన్‌ను కట్టుదిట్టంగా అమలు చేయాలని జాతీయ బిసి కమీషన్ చైర్ పర్సన్ హన్స్‌రాజ్ గంగారాం ఆహిర్ అన్నారు. సోమవారం రామగుండంలో పర్యటించిన బిసి కమీషన్ చైర్ పర్సన్ హన్స్‌రాజ్ గంగారాం ఆహిర్‌కు జ్యోతి భవన్ ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సిఎల్, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, తహాశీల్దార్‌లు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఎన్టీపీసీ లాంజ్ రూమ్‌లో తెలటంగాణ ప్రభుత్వ పరిధిలో జిల్లాలో ఓబిసి రిజర్వేషన్ అమలుపై అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, జిల్లా అధికారులతో బిసి కమీషన్ చైర్ పర్సన్ హన్స రాజ్ గంగారాం ఆహిర్ సమీక్షించారు. జిల్లా జనాభాలో ఓబిసి శాతం, అక్షరాస్యత, ఓబిసి సంక్షేమ హాస్టల్స్ నిర్వహణ, ఓబిసి విద్యార్థుల ప్రి మెట్రిక్ స్కాలర్ షిప్, పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్, రైతులు, వ్యవసాయ కూలీల వివరాలు, ఓబిసి నిరుద్యోగులు మొదలగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో విద్యార్థులకు ఓబిసి సర్టిఫికేట్ పజారీ చేస్తున్న విధి విధానాలను ఆరా తీశారు. జిల్లాలోనిగ్రామ పంచాయతీలలో ఓబిసి రిజర్వేషన్ అమలు, ఓబిసి సర్పంచ్‌ల వివరాలు తెలుసుకున్నారు. జిల్లాలో 9వ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివే ఓబిసి విద్యార్థులకు ప్రీ మెట్రిక్స్ స్కాలర్ సిప్, ఇంటర్, ఆపైన చదివే వారికి పోస్టు మెట్రిక్స్ స్కాలర్ షిప్ ప్రభుత్వం మంజూరు చేస్తుందని అధికారులు వివరించారు. రామగుండం వైద్య కళాశాలలో ప్రవేశాల సందర్భంగా ఓబిసి రిజర్వేషన్ అమలుపై అధికారులతో ఓబిసి కమీషన్ చైర్ పర్సన్ హన్స్‌రాజ్ గంగారాం ఆహిర్ చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా బిసి అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల పేరుతో యువకులను దగా చేస్తున్న మాఫియా

మొదటి పేజి తురువాయి..



**గోదావరిఖని, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం రైతులకు సరసమైన ధరలకు ఎరువులు అందించాలనే సదుద్దేశంతో నిర్వహిస్తున్న రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) కర్మాగారంలో ఉద్యోగాల మాఫియా ఏర ్రడి నిరుద్యోగులను నిండ ముంచుతుందన్న ఫిర్యాదుల వెలువడుతున్నాయి. సోమవారం నాడు గోదావరిఖని ప్రాంతంలోని ఆర్ఎఫ్‌సిఎల్ కర్మాగారం పర్యవేక్షణకు వచ్చిన కేంద్ర ప్రభుత్వం బిసి కమీషన్ చైర్మన్ హన్స రాజ్ గంగారాం ఆహిర్‌ను ఈ మేరకు బిజెపి జిల్లా కమిటీ అధ్యక్షులు రావుల రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. అలాగే ఈ సందర్భంగా బిసి కమీషన్ చైర్మన్‌కు ఆర్ఎఫ్‌సిఎల్ పునఃప్రారంభం అయిన సమయంలో నియమించిన కాంట్రాక్టు కార్మికుల నియామకం జరిగింది. ఆ నియామకం మోసపూరితంగా అమాయక నిరుద్యోగులైన యువకులను మోసం చేసి లక్షలాది రూపాయలు కొన్ని వందల మంది యువకుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసి నిరుద్యోగులను దగా చేశారని భాజాపా చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కాంట్రాక్టు పనులను పర్మినెంట్ ఉద్యోగం అవుతుందని మాయ మాటలు చెప్పి అమాయక నిరుద్యోగులను మోసం చేశారని ఆయన ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. లక్షల రూపాయలు దళారులకు ఇచ్చిన నిరుద్యోగులకు ఒక సంవత్సరం తరువాత పూర్తిగా గెలిసింది. తాము మోసానికి గురైనట్లు భావించి తమ ఉద్యోగాలకు భద్రత



లేదని, అది పూర్తిగా కాంట్రాక్టు ఉద్యోగం అని, తమ డబ్బులను తిరిగి వాపస్ ఇవ్వాలని కోరితే డబ్బులు తీసుకున్న వారు పూర్తిగా దళారులుగా తేలింది. ఇందులో డబ్బులు తీసుకున్న వారికి సదర్ సబ్ కాంట్రాక్టర్‌కు అప్పగించారని తేలింది. ఇదంతా స్థానిక ప్రజాప్రతినిధి అనుచరులు సన్నిహితులు దగ్గరి బంధువలని తేలింది. ఈ పరిణామాలలో కొంత మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అందులో ఒకరు మృతి చెందారు. మిగిలిన వారు బ్రతికిన జీవచ్ఛవంలా ఉన్నారు. వందలాది మంది యువకులను మోసం చేసి లక్షల రూపాయలు వసూలు చేసిన వారిని గుర్తించి, వారి నుంచి బాధితులకు న్యాయం చేయాలని భాజాపా జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్ కేంద్ర బిసి కమీషన్ చైర్మన్ హన్స్ రాజ్ గంగారాం అహిర్‌ను కోరారు. ఈ ఫిర్యాదు చేసిన వారిలో భాజాపా నాయకులు గాండ్ల ధర్మపురి, మామిడి రాజేష్, మాతంగి రేణుక, పల్లకొండ నర్సింగ్, జూల విజయ్, మంద శ్రీనివాస్ తదితరులున్నారు. ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల పేరుతో మోసపోయిన వారు బడుగు, బలహీన వర్గాలకు చెందిన యువకులు అని వారికి న్యాయం చేయాలని వారు బిసి కమీషన్ చైర్మన్‌ను కోరారు. ఈ ఉద్యోగాల కుంభకోణంపై సమగ్రంగా విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



# సింగరేణి యాజమాన్యం జారీచేసిన సర్క్యులర్ రద్దు చేయండి

**రామగిరి-ప్రభాతవార్త:** సింగరేణి యాజమాన్యం జారీచేసిన రిటైర్డ్ సర్టిఫికెట్ హోల్డర్స్ వారిని ఎంవిటిసి లో ట్రైనింగ్ ఆఫీసర్,అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్,ఇన్స్పెక్టర్ లుగా నియమించుటకు జారీచేసిన సర్క్యులర్ కు వ్యతిరేకంగా సోమవారం రోజు ఓసీపీ2,ఆర్జీ3 యందు నిరసన కార్యక్రమం నిర్వహించి సర్క్యులర్‌ను రద్దు చేయాలని గని సేఫ్టి ఆఫీసర్ ఆసిఫ్ గారికి మెమోరాండం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఓసీపీ2 మైనింగ్ స్టాఫ్ ఫిట్ సెక్రెటరి సాధిక్,బత్తుల రమేష్,స్థానం రామకృష్ణ,మహేశుని వెంకటేశం,కొమ్ము రామస్వామి,బాజిపాశ తదితరులు ఉన్నారు.

## రాంగ.. పొంగ.. సల్లగా సూడు ఆంజనేయ స్వామి

- బిజిగిరిషరీఫ్ అల్లాహ్.. ప్రత్యేక ప్రార్థనలు.. ఈటల రాజేందర్





**జ వి ్మ క ం ట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం లలితాపూర్ గ్రామం వద్ద ఆదివారం రాత్రి 8గంటల ప్ర ా ం త ం ల ో హుజురాబాద్ బిజెపి ఎమ్మెల్యే, రాష్ట్ర బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ ప్రయాణిస్తున్న కాన్వాయిలో ఎదురుగా వస్తున్న గొర్ల మందను తప్పించడానికి డ్రైవర్ సడన్ బ్రేక్ వెయ్యగా, వెనుక వస్తున్న ఎస్కార్ట్ వాహనం ఈటల ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢీ కొట్టడంతో వాహనానికి స్వల్పంగా నష్టం జరగగా, కారులో ప్రయాణిస్తున్న ఈటల, ఆయన అనుచరులు క్షేమంగా ఉన్నారు. ఎలాంటి స్వల్ప గాయాలు కూడా కాలేదు. ప్రమాదం నుండి బయట పడడంతో భారతీయ జనతా పార్టీ (బిజెపి) నేతలు, కార్యకర్తల ఒత్తిడి మేరకు ఈటల రాజేందర్‌ను సోమవారం ఉదయం హుజురాబాద్ నియోజకవర్గంలో అత్యంత భక్తుల ఆధారణలు పొందిన చెల్పూర్ అభయ ఆంజనేయ స్వామి ఆలయానికి గ్రామ సర్పంచ్ నేరేళ్ల మహేందర్ గౌడ్, మండల సాయి బాబాలు ప్రత్యేకంగా తీసుకువచ్చి ఆంజనేయ స్వామి ఆలయంలో, సీతరామ చంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవుని సిందూరం నుదుటన పెట్టి, కంకణం కట్టి దీవించి పంపించారు. ఇంతటితో ఆగకుండా జమ్మికుంట మండలానికి చెందిన బిజెపి నేతలు బిజిగిరిషరీఫ్ దర్గాకు తీసుకువెళ్లి (బిజిగిరిషరీఫ్ అంకూషావళి దేవుడు) అల్లాహ్‌కు ఛాదర్ తలపై పెట్టుకుని ఎత్తుకెళ్లి దర్గాలోని సమాధులపై ఛాదర్‌ను కప్పి, ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ గడిచిన 20 సంవత్సరాల కాలంలో ఎన్నో ప్రమాదాలు గురైయ్యాయని, దేవుడి దయ, నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో అనేక మార్లు ప్రమాదాల నుండి బయట పడ్డానని, భగవంతుని దీవెనలు, ప్రజల ఆశీస్సులు ఉన్నంత కాలం ప్రజల కోసం సేవ చేస్తూ, పంచభూతాలను ఆస్వాదిస్తానని ఈటల రాజేందర్ అన్నారు. చెల్పూర్ గ్రామం గుండా రాంగ.. పొంగ సల్లంగా సూడాలని ఆంజనేయ స్వామిని మొక్కానని ఈటల అన్నారు. సర్పంచ్ మహేందర్ గౌడ్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావులు చెల్పూర్ ఆంజనేయ స్వామిని దర్శించుకుంటే సమస్త దుష్టపీడలు దూరమవుతాయని, దేవుని ఆశీస్సుల కోసం చెల్పూర్ ఆంజనేయ స్వామి గుడికి రావడం జరిగిందన్నారు. ఈటల రాజేందర్ వెంట దర్గా మత పెద్దలు యాసిన్, కమిటీ అధ్యక్షులు మహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, లతీఫ్ హుస్సేన్, బిజెపి నేతలు కంకణాల రమాదేవి, పంజాల లక్ష్మి, స్వరూపలతో పాటు వందలాది మంది పాల్గొన్నారు.

## కొండాపూర్ డంపింగ్ షెడ్ పశువులకు నిలయమైందంటున్న గ్రామస్థులు

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో నిర్మించిన డంపింగ్ షెడ్ ఉపయోగంలో లేకపోగా గ్రామస్థులే దర్జాగా పశువులను కట్టి వేస్తున్నారంటూ గ్రామస్థుడైన మార్క రాజ్‌కుమార్ ఆరోపిస్తున్నాడు. వేలాది రూపాయలతో నిర్మించిన డంపింగ్ షెడ్ ఇలా నిరుపయోగంగా ఉండటం వలన ఎవరికి తోచినట్టుగా వారు వాడుకుంటున్నప్పటికి పట్టించుకునే వారు లేరని అంటున్నాడు. ఇదే డంపింగ్ షెడ్ వెనకాల గల ప్రభుత్వ భూమిలో ప్రైవేట్ వ్యక్తులు రేకుల షెడ్ కూడా వేసుకున్న అడిగే వారే లేకపోవడం బాధాకరమని సోమవారం రోజున సోషల్ మీడియాలో తన ఆవేదనను వెలిబుచ్చారు. సదరు ప్రజాప్రతినిధులు, అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది.



# నిరుపేద మైనార్టీలకు ఆదుకునేందుకే మైనార్టీ ఆర్థిక మద్దతు పథకం

- మైనార్టీ బంధు నిరంతర ప్రక్రియ - ప్రతినెల లబ్దిదారులకు చెక్కులను అందిస్తాం
- గంగా, జమున నదుల సంగమంగా హిందూ ముస్లీంలు సోదరభావంతో ఉండాలి
- జిల్లాలోని 174మందికి రూ.1.74కోట్లు విలువ చెక్కులు, 650 మందికి కుట్టుమిషన్‌లు పంపిణీ
- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్, ప్రభాతవార్త :** నిరుపేద మైనార్టీలకు ఆర్థికంగా బలోపేతం చేసి వారిని ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వంద శాతం సబ్సీడిపై ఆర్థిక మద్దతు పథకాన్ని చేపట్టారని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం కలెక్టర్ ఆడిటోరియంలో ముస్లీం, మైనార్టీలకు ఆర్థిక మద్దతు పథకం కార్యక్రమం ద్వారా జిల్లా పరిధిలోని కరీంనగర్, హుజురాబాద్, చొప్పదండి, మానకొండూర్, నియోజకవర్గాలతో పాటు హుస్నాబాద్ నియోజకవర్గంలోని 174 మంది లబ్ధిదారులకు రూ. 1కోటి 74లక్షల విలువ గల చెక్కులను, జిల్లా పరిధిలోని నాలుగు నియోజకవర్గాలలోని 650 మందికి కుట్టుమిషన్‌ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ .. నియోజకవర్గంలోని 119, చొప్పదండి 10, మానకొండూర్ 17, హుస్నాబాద్ 4, హుజరాబాద్ 24 మొత్తం 174 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ.1లక్ష చొప్పున రూ.1.74 కోట్ల విలువ గల చెక్కులను జిల్లా పరిధిలోని కరీంనగర్ నియోజకవర్గంలో 350 మందికి హుజురాబాద్, మానకొండూర్, చొప్పదండి నియోజకవర్గాలకు 100 చొప్పున మొత్తం 650 మందికి కుట్టుమిషన్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ .. మైనార్టీలకు ఆర్థిక మద్దతు పథకం నిరంతర ప్రక్రియఅ ని, ఈ పథకం ద్వారా ప్రతి నెల అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ వస్తే నిత్యం హిందూ, ముస్లీంల మత ఘర్షణలు, తీవ్రమైన విద్యుత్ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని భయపెట్టే వారన్నారు. రాష్ట్ర ఆవిర్భావంతో పరిస్థితులు అందుకు భిన్నంగా మారి అభివృద్ధిలో దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణలో విరాజిల్లుతుందని, ఇక్కడ గంగ జమున నదుల్లా హిందూ, ముస్లీంలు సోదర భావంతో కలిసి మెలిసి ఉంటూ మత ఘర్షణలు గాని, గొడవలు, కర్ఫ్యూ, 144 సెక్షన్ అమలు గాని లేని శాంతియుత వాతావరణం తెలంగాణలో నెలకొందన్నారు. తెలంగాణలో శాంతియుత వాతావరణంతో పాటు అభివృద్ధి కూడా వేగవంతంగా జరుగుతుండడంతో అమెజాన్, గూగుల్ వంటి ప్రపంచ స్థాయి కంపెనీలు తెలంగాణకు వస్తున్నాయని తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. గతంలో కరీంనగర్ జిల్లాకు రావాలంటే భయపడేవారని, ఇక్కడ ఉద్యోగానికి బదిలీపై రావడాన్ని పనిష్మెంట్‌గా భావించే స్థితులు ఉండేవన్నారు. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయి అభివృద్ధితో పాటు అద్భుతమైన కేబుల్ బ్రిడ్జి, మానేరు రివర్ ఫ్రంట్, అద్భుతమైన ఐలాండ్‌ల నిర్మాణాలతో హైద్రాబాద్ తరువాత గొప్ప నగరంగా కరీంనగర్ నిలుస్తుందన్నారు. ఇప్పుడు కరీంనగర్ జిల్లాకు రావడానికి ఆసక్తిని చూపిస్తున్నారన్నారు. నిరుపేద మైనార్టీలకు ఆదుకునేందుకు మైనార్టీలకు సీఎం కేసీఆర్ ఆర్థిక మద్దతు పథకాన్ని తీసుకువచ్చారని, బీసీల చేయూత కార్యక్రమంలా మైనార్టీలకు ఆర్థిక పథకాన్ని తీసుకువచ్చారని, బీసీలకు చేయూత కార్యక్రమంలా మైనాఈర్టలకు ఆర్థిక మద్దతు పతకాన్ని నిరంతరం ప్రక్రియగా ప్రతి నెల అర్హులైన లబ్ధిదారులకు అందిస్తామని తెలిపారు. పథకం కోసం దళారులను ఆశ్రయించవద్దని, ఎవరైనా ఈ పథకం కోసం లంచం ఇచ్చినట్టు తీసుకున్నట్లు తెలిస్తే కలెక్టర్‌ల ద్వారా వారి నుండి తిరిగి చెక్కులను వాపస్ తీసుకుంటామని, లంఛం ఇచ్చిన వారిపై, తీసుకున్న వారిపై ఇద్దరిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ డబ్బును సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధిని సాధించాలన్నారు. హిందూ ముస్లీంలు కలిసిమెలిసి జీవిద్దాం నగరాన్ని మరింత అబివృద్ధి చేసుకుందామని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బీ.గోపి, నగర మేయర్ వై.సునీల్‌రావు, జడ్పీ కో.ఆప్షన్ మెంబర్ షూకూర్, హాజ్ కమిటీ మెంబర్ ఇర్ఫాన్, సూడా డైరెక్టర్‌లు యూసుఫ్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, కార్పొరేటర్‌లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో విస్తృతంగా పర్యటించిన కమీషనర్ ప్రఫూల్ దేశాయ్

- నగరంలోని పారిశుద్ధ్య పనులు ఆకస్మిక తనిఖీ
- పారిశుద్ధ్య పనులు, నీటి తొలగింపు చర్యలపై అధికారులకు ఆదేశాలు



కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త : కరీంనగర్ నగరంలో కమీషనర్ ప్రూపుల్ దేశాయ్ సోమవారం విస్తృతంగా పర్యటించారు. నగరంలోని పలు డివిజన్ ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులు, డ్రైనేజీలు, నీరు నిల్వ ప్రాంతాలను తనిఖీ చేసి పరిశీలించారు. ప్రత్యేక పారిశుద్ధ్య పనులు, వర్షం నీరు తొలగింపు చర్యలపై అధికారులను ఆదేశించారు. నగరంలోని బస్టాండ్ సమీపంలో గార్బేజ్ లిఫ్టింగ్ పాయింట్‌ను తనిఖీ చేసి పారిశుద్ధ్య కార్మికులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రఫూల్ దేశాయ్ మాట్లాడుతూ .. నగర వ్యాప్తంగా పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండాలన్నారు. నగరంలో రహదారులతో పాటు డివిజన్ రోడ్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయడంతో పాటు .. గార్బేజ్ లిఫ్టింగ్ పాయింట్లను కూడా శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ప్రతి రోజు ఏర్పాటు చేసిన చెత్త బుట్టల్లో చెత్త లేకుండా లిఫ్ట్ చేయాలని సానిటేషన్ విభాగం అధికారులు సిబ్బందిని ఆదేశించారు. నగరంలో ఎక్కడైతే వర్షాలతో నీరు నిలిస్తే వెంటనే డీఆర్‌ఎఫ్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తక్షణ చర్యలు చేపట్టి నీరు నిలవకుండా నీటి తొలగింపు చర్యలు చేపట్టాలన్నారు. ఓపెన్ స్థలాల్లో కూడా వర్షం నీరు నిల్వ నిలిస్తే ప్రత్యేక మోటారు పంపుల సహాయంతో నీటిని డ్రైనేజీ కన్టెక్టివిటీ ఉన్న చోట చెత్త ఆగకుండా చూడాలని, ఎక్కడైన చెత్త ఆగినట్లు కనిపిస్తే వెంటనే తొలగించి, మురుగు నీరు సులువుగా డ్రైనేజీల్లో ప్రవహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి డివిజన్ వారిగా నగర వ్యాప్తంగా ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. నగరంలో ఎక్కడైతే డ్రైనేజీలు శిథిలావస్థకు చేరి కూలిపోతే వాటిని గమనించి డ్రైనేజీలో కూలీన సిల్ట్ ఉంచే తొలగించాలన్నారు. కూలీన డ్రైనేజీలను మరమ్మత్తులు చేయించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ సూపర్‌వైజర్ రాజమనోహర్, డీఈ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుని లీలలు చాలా గొప్పవైనవి

- భగవద్గీనను ప్రతిఒక్కరూ పఠించాలి - డా.వి.నరేందర్‌రెడ్డి
- అల్ఫోర్స్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :** శ్రీకృష్ణుని లీలలు చాలా గొప్పవైనవని, మధురమైనవని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్‌రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణుని విగ్రహానికి వేదమంత్రాల మధ్య ఘనంగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభించారు. కృష్ణం వందే జగద్గురుం సంబురాలకు విశిష్ట అతిథిగా హాజరైన నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ .. కృష్ణాష్టమి పండుగ యువతలో చాలా ఉత్సాహాన్ని నింపుతుందని, ఆనందోత్సాహాల మధ్య నిర్వహింపబడేదని చెప్పారు. ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెదలాలని, పలు పూజా కార్యక్రమాలను ఆచార సాంప్రదాయాలతో చేపట్టి భగవంతుని అనుసంధానం కావాలని, ఆయుష్షు పెంపొందించుకోవాలని వారు చెప్పారు. ప్రతి ఒక్కరూ పరమాత్ముడైన శ్రీకృష్ణుని బోధనలను మరియు శ్రీకృష్ణుడు, అర్జునుల మధ్య జరిగిన సంభాషణ తెలుపబడిన భగవద్గీతను ప్రతి ఒక్కరూ శ్రద్ధగా పఠించాలని చెప్పారు. శ్రీకృష్ణుడు ఉద్భవించినటువంటి శ్రీకృష్ణాష్టమిని మన దేశంలోనే కాకుండా యావత్ ప్రపంచంలో అట్టహాసంగా వేడుకగా కోలాహలం మధ్య ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలుపుతూ ఉత్సాహానికి ఆప్యాయతకు మారుపేరుగా నిలుస్తున్న శ్రీకృష్ణాష్టమి అత్యంత భక్తి శ్రద్ధలతో కుటుంబసభ్యులకుతో ఆనందోత్సాహాల మధ్య నిర్వహిస్తారని చెప్పారు. శ్రీకృష్ణుడి జన్మస్థలమైన మధురలో స్వామి వారికి ప్రతీ పాత్రమైన బృందావనంలో ఆకాశమే హద్దుగా విధ్యుత్కాంతుల మధ్య వివిధ రకాల పుష్పాలతో, పంచామృతాలతో, పండ్లతో, సుగంధద్రవ్యాలతో అభిషేక కార్యక్రమాన్నిచాలా గొప్పగా నిర్వహిస్తారని వారు చెప్పారు. విద్యార్థుల్లో భక్తి బావాలను పెంపొండించడానికై చారాత్రాత్మకమైన శ్రీకృష్ణుని చరిత్ర తెలియజేయానికై పాఠశాలలో నేడు ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించడం జరిగిందని ప్రత్యేకంగా శ్రీకృష్ణుడికి ఇష్టమైన పలు నైవేధ్యాలను సమర్పించారు. సుమారు 180 మంది విద్యార్థులు శ్రీకృష్ణుని గోపికల వేషధారణలతో విచ్చేసి పండుగ వాతావరణాన్ని రెట్టింపు చేశారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి నందగోపాల ఓ నందగోపాల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీంనగర్ వార్త

# ఆడపిల్లల సొమ్ము తిన్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

- భేటీ బచావో - భేటీ పడావో నిధులు భారీగా దుర్వినియోగం
- అడ్డదార్లు తొక్కిన అధికారులను కాపాడుతున్న మంత్రి గంగుల
- దోషులుగా నిర్ధారణ అయిన కలెక్టర్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు
- బీజేపీ మాజీ నగర అధ్యక్షులు బేతి మహేందర్‌రెడ్డి
- సంబంధిత అధికారులపై ప్రధానమంత్రి కార్యాలయంలో ఫిర్యాదు



**కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త :** ఆడపిల్లల బంగారు భవితకై ప్రధాన మంత్రి మోడీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భేటీ బచావో – భేటీ పడావో పథకం ప్రచారం కోసం కేంద్రం ఇచ్చిన నిధులను అధికారులు అందినకాడికి దోచుకున్నారని బిజేపీ మాజీ నగర అధ్యక్షులు బేతి మహేందర్‌రెడ్డి ఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయంలో ఫిర్యాదు చేయగా పీఎంవో కార్యాలయం నుండి తక్షణమే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాల్సిందిగా కేంద్ర ప్రభుత్వ మహిళా శిశు సంక్షేమ శాఖకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని బేతి మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. వివరాలలోకి వెళితే .. జూలై 26,2023న పీఎంవో కార్యాలయంలో బేతి మహేందర్‌రెడ్డి ఫిర్యాదు చేయగా , ఫిర్యాదును స్వీకరించి దాయి క్కొ కేసును పీఎం వోపీ జీ/డీ /20 23/ 0156908 నమోదు చేసి జూలై 27, 2023న కేంద్ర ప్రభుత్వ మహిళా శిశు సంక్షేమ శాఖకు బదిలీ చేయగా ఆ శాఖ ఆగష్టు 10, 2023న తెలంగాణ రాష్ట్ర మహిళా, శిశు శాఖ ప్రత్యేక కార్యదర్శి భారతి హోళ్ళికేరి విచారణ చేసి చర్యలు చేపట్టి ఆ నివేదికను పంపాల్సిందిగా ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రచన బొలిమేర ఆదేశాలు జారీ చేయడం జరిగిందని మహేందర్‌రెడ్డి తెలిపారు. మహేందర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదులో భేటి బచావో – భేటీ పడావో ఆడ పిల్లలను రక్షించడానికి, చదివించడానికి ప్రజల్లో అవగాహన కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం రెండేళ్ళుగా అనగా 2018 –2019, 2019 –2020లకు పథకం అమలు కోసం మొత్తంగా రూ.93.70 లక్షల నిదులు కరీంనగర్ జిల్లాకు కేటాయించగా ఇందులో రూ.71.14లక్షల నిధులు ఖర్చు చేసి నట్లు జిల్లా సంక్షేమ అధికారి (డీడబ్ల్యూవో) శారద, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (డీసీపీవో) పర్వీన్‌లు లెక్కల్లో చూపెట్టారని అన్నారు. ఈ లెక్కల్లో గోడలపై వాల్ పెయింటింగ్ వేయకున్నా వేసినట్లు, మొబైల్ ప్రచార వ్యాన్ ప్రతి రోజు గ్రామాల్లో తిరగకున్న తిరిగినట్లు, కరపత్రాలు ముద్రించకున్నా ముద్రించి పంచినట్లు, పోస్టర్‌లు, స్టిక్కర్లు ముద్రించకున్న ముద్రించి గోడలకు అతికేసినట్లు, కళ బృందాలు ప్రోగ్రాంలు చేయకున్నా చేసినట్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయకున్నా చేసినట్లు, ఆన్‌లైన్ ప్రచారం కోసం యానిమేషన్ చిత్రాలు తీయకున్నా తీసినట్లు, అలాగే వీటన్నిటి వీడియోలు, ఫోటోలు తీయకున్న తీసినట్లు డిస్ట్రిక్ట్ ప్రెస్ కమిటీ (డీపీసీ) అనుమతులు తీసుకోకుండానే తప్పుడు లెక్కలు జిల్లా సంక్షేమ అధికారి శారద, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ పర్వీన్‌లు చూపెట్టి నిదుల దుర్వినియోగంకు పాల్పడ్డారని, దీనిని విచారణ అధికారైన జిల్లా సంక్షేమ అధికారి వి.పద్మావతి నివేదికలో పేర్కొని దాని యొక్క లేబర్ నెంబర్ ఎ3/777/2020-21, ఫిబ్రవరి 15,2022 రోజున కమీషనర్ రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖకు చర్యలు తీసుకుని దుర్వినియోగం చేసిన నిధులను రికవరీ చేయాల్సిందిగా కోరారు. ఈ నివేదికను జిల్లా కలెక్టర్‌కు డిశంబర్ 29,2020న సమర్పించి తరువాత జనవరి 27,2021 రోజున సప్లిమెంటర్ రిపోర్టును అందించడం జరిగింది. నాలుగు నెలల తరువాత జిల్లా కలెక్టర్ ఈ ఇద్దరి అధికారులకు మే 24,2021 రోజున షోకాజ్ నోటీసులు ఇచ్చి అందులో ఏడు రోజుల వ్యవధిలో సమాధానం ఇవ్వాలని పేర్కొనడం జరిగిందని మహేందర్‌రెడ్డి తెలిపారు. ఆడపిల్లల సొమ్ము తిని చేయని పనుల చేసినట్లు అందినకాడికి దోచుకున్న అధికారులను జిల్లా మంత్రి గంగుల కమలాకర్ అండదండలతో వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాపాడుతున్నారని మహేందర్‌రెడ్డి ఆరోపించారు. ఇప్పటికైనా పీఎంవోకు ఇచ్చిన ఫిర్యాదులో భాగంగా కేంద్ర మహిళ, శిశు అభివృద్ధి శాఖ ఆదేశాలను పరిగణలోకి తీసుకుని భేటి బచావో – బేటి పడావో నిధుల దుర్వినియోగంకు పాల్పడి ఆడపిల్లల సొమ్ము కాజేసిన నివేదికలో పేర్కొన్న అధికారులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసే విధంగా ఆదేశించి వారిని వెంటనే విధుల నుండి తొలగించాలని రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శిని బిజేపీ మాజీ నగర అధ్యక్షులు బేతి మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సమావేశంలో మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు జమాల్, బిజేపీ సీనియర్ నాయకులు సుమన్, నరహరి, కట్టసాయి, నవీన్, శ్రీనివాస్, అనిల్, శ్యామ్ పాల్గొన్నారు.

# దళితబంధు లబ్ధిదారులు ఎంపిడివో కార్యాలయం ముట్టడి.. ధర్నా.. రాస్తారోకో..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో దళితులను ఆర్థికంగా బలోపేతం చేస్తామంటూ దళితుల సామాజిక అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం.. అంటూ 2021లో పైలెట్ ప్రాజెక్టుగా హుజూరాబాద్ నియోజకవర్గాన్ని ఎంపిక చేసుకుని, 18035మంది లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో 10లక్షలు ముట్టజెప్పిన అంటున్న జిల్లా ఎస్సి కార్పోరేషన్ ఈడి మాటలు మోసపూరితం అన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో దళితబంధు పథకం కింద దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులు ఇంకా వందల సంఖ్యలో ఉన్నారని, రెండోవ విడుత సొమ్ము ఇంకా పూర్తి స్థాయిలో పడలేదని, ఇల్లందకుంట మండలంలో ఇద్దరు దళిత నేతలు ఉండికూడా దళితుల సమస్యను పట్టించుకోకుండా అనిచివేతగా గురిచేస్తున్నారంటూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మార్పిఎస్ ఇంచార్జి ఇంజం వెంకటస్వామి అధికారులపై మండిపడ్డారు. ఇల్లందకుంట మండలం ఎంపిడివో కార్యాలయ సిబ్బంది, మండల దళిత నాయకులు వారికి సంబంధించిన కొంత మంది ఫైళ్లు మాత్రమే ఇల్లందకుంట ఆఫీస్ నుండి కరీంనగర్ ఈడి ఎస్సి కార్పోరేషన్‌కు పంపారని, మిగతా దళితబంధు లబ్దిదారుల ఫైళ్లను కరీంనగర్ పంపకుండా ఇక్కడనే తొక్కిపెడుతున్నారంటూ సోమవారం ఇల్లందకుంట ఎంపిడివో కార్యాలయాన్ని ముట్టడించి, ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. వంద మందికి పైగా దళిత బంధు లబ్దిదారులు ఎమ్మార్పిఎస్ నాయకుల వెంట ఎంపిడివో కార్యాలయం చేరుకున్నారు. 11గంటల వరకు అధికారులు ఎవ్వరు రాకపోవడంతో ఎమ్మార్పిఎస్ నేతలు లబ్దిదారులతో కలిసి ధర్నా, రాస్తారోకోకు దిగారు. ఈ సందర్భంగా ఇంజం వెంకటస్వామి మాట్లాడుతూ 3-4 నెలలుగా ఇల్లందకుంట ఎంపిడివో కార్యాలయం నుండి కరీంనగర్ ఎస్సి కార్పోరేషన్‌కు ఫైళ్ల వెళ్లడం లేదని ఆయన ఆరోపించారు. లబ్దిదారులు అనేక సార్లు కార్యాలయాలు చుట్టూ తిరిగి వేసారి పోతున్నారని, ఎంపిడివో సిబ్బంది దళితబంధు లబ్దిదారులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని వెంకటస్వామి అన్నారు. గత 15రోజుల నుండి ఎంపిడివో లీవ్‌లో ఉన్నప్పటికి, మరెవ్వరికి ఇంచార్జి ఇవ్వకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని, దళిత నాయకులు ఉండికూడా దళితబంధు లబ్దిదారుల సమస్యను పరిష్కరించడంలేదన్నారు. 10రోజుల్లో దళితబంధు లబ్దిదారులందరికి చెల్లింపులు జరగకపోతే ఎంపిడివో కార్యాలయం ముట్టడిస్తామని ఎమ్మార్పిఎస్ జిల్లా ఇంచార్జి ఇంజం వెంకటస్వామి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నేతలు కట్ల కుమార్, కుమారాస్వామి, రాజయ్య, మొతే సారయ్య, మడికొండ సారయ్య, సురేష్, సదయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# వార్త కథనానికి స్పందన... దాతృత్వం చాటుకున్న కలెక్టర్

**- బాధిత కుటుంబానికి రూ. 25వేలుఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ దొడ్డే ఆంజనేయులు**




అవన్న హస్తం కోసం తల్లి వేడుకోలు

జమ్మికుంట, ప్రభాత వార్త: ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండే వ్యక్తిత్వం ఆయన సొంతం. దయార్ధ హృదయం కలిగిన మంచి మనసున్న వ్యక్తి ఆ కలెక్టర్. తన సొంత ఊరును, ఊరి ప్రజలను మర్చిపోకుండా తనకు వీలైన సహాయం చేస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆ ఐఏఎస్ అధికారి. ఆయన కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని అబాది జమ్మికుంటకు చెందిన దొడ్డే ఆంజనేయులు, ప్రస్తుతం జార్ఖండ్ రాష్ట్రంలో దుంకా జిల్లా కలెక్టర్ గా పనిచేస్తున్నారు. రెండు రోజుల క్రితం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లికి చెందిన షహీద అను ఒంటరి మహిళ తన కొడుకు తీవ్ర అనారోగ్యం పాలు కావడంతో వైద్యం చేయించడానికి ఆర్థిక స్థోమత లేక దాతల సహాయం కోరింది. ఈ విషయం సంబంధించిన వార్త కథనం వార్త పత్రికలో ప్రచురితం కావడంతో వార్త కథనానికి స్పందించి విషయం తెలుసుకున్న ఆంజనేయులు వెంటనే స్పందించి 25 వేలు సహాయం కోసం ఎదురు చూస్తున్న బాధితుని తల్లి బ్యాంక్ అకౌంట్ కు పంపి తన దాతృత్వం చాటుకున్నారు. తన కొడుకు వైద్య సహాయానికి ఆర్థిక సహాయం చేసిన కలెక్టర్ ఆంజనేయులుకు తల్లి షహీద కృతజ్ఞతలు తెలియజేసింది. షహీద మాట్లా డుతూ.... కలెక్టర్ ఆంజనేయులు మా కుటుంబ పరిస్థితి, నా కొడుకు ఆరోగ్య పరిస్థితి అర్థం చేసుకుని రూ. 25వేలు ఆర్థిక సహాయం అందించడంతో తన కొడుకు ప్రాణాల్ని కాపాడుకోగలనన్న ధైర్యం, నమ్మకం కలిగిందని, తన బిడ్డ వైద్య ఖర్చులకు సహాయం చేస్తున్న దాతలు ప్రతి ఒక్కరికి ఆమె ధన్యావాదములు తెలిపారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యవర్గ సమావేశం బహిష్కరణ

**- బహిష్కరించిన కార్యవర్గ సభ్యులు**

శంకరపట్నం, ప్రభాత వార్త: శంకరపట్నం మండలం పరిధిలోని తాడికల్ గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సోమవారం ఎంసి సమావేశానికి అధ్యక్షత వహించిన అధ్యక్షుడు కేతిరి మధుకర్ రెడ్డి సమావేశంలో సంఘం సభ్యులు పట్ల అహంకార పూరితంగా వ్యవహరించాలని సమావేశం బహిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం డైరెక్టర్ దొంగల రాములు మాట్లాడుతూ... సమావేశంలో అధ్యక్షులు కేతిరి మధుకర్ రెడ్డి సంఘం డైరెక్టర్ల పైన అహంకారపూరితంగా అవమానపరిచారని సమావేశాన్ని సభ్యులను ఏక వచనంతో మాట్లాడడం ఎంత వరకు సమంజసమని ఆయన చైర్మన్ ప్రశ్నించామని అన్నారు. అనంతరం మాజీ సొసైటి చైర్మన్ పొలాటి హనుమంతరావు మాట్లాడుతూ... సమావేశాన్ని అధ్యక్షుని వ్యవహార శైలికి నిరసనగా బహిష్కరించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యక్షులు నరహరి వెంట రమ ణారెడ్డి మాట్లాడుతూ.... లోన్లు మంజూరు విషయంలో రైతులను ఇబ్బందికి పదే పదే గురి చేస్తున్నారని ఆయన అన్నారు. వీరితో పాటు సభ్యులు మేడిశెట్టి శ్రీనివాస్, జూల శ్రీనివాస్, కలకుంట్ల సత్యనారాయణ రావు, కానుగ స్వరూప, తిరుపతి, సమ్మయ్య పై సభ్యుల వాదనకు మారి తాము బలపరుస్తూ సమావేశం



బహిష్కరించామని వారు పేర్కొన్నారు. సభ్యుల ఆరోపణతో సొసైటి సహకార సంఘం సమావేశం గందరగోళంగా ఏర్పడింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొరిమి వేణు, అసిస్టెంట్ కార్యదర్శి పోలు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశానికి హాజరై మృతుల కుటుంబాలను పరామర్శించిన ఈటల

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండలం పోతిరెడ్డిపల్లిలో అదే గ్రామానికి చెందిన తిప్పని పరమేశ్వరి, ఈరవేన ఒదెలులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, అదే గ్రామానికి చెందిన బిజెపి నేత ఉడుత కుమార్ ద్వారా సమాచారం అందుకున్న బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సోమవారం ఆ గ్రామానికి చేరుకుని మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఒక్కొక్క కుటుంబానికి 5వేల ఆర్థిక సహాయం అందించారు. ఇదిలా ఉండగా అదే గ్రామ కారోబార్ రాపర్తి శ్రీనివాస్ నూతన గృహాన్ని నిర్మించగా అదే రోజు ఏర్పాటు చేసుకున్న గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఆయన వెంట బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, మండల నేతలు మోటం వెంకటేష్, ఐలవేని కుమార్, కొలిశెట్టి మొండయ్య, తిప్పని సమ్మయ్య, రాపర్తి సతీష్, రాసపల్లి వెంకటేష్, ఈదునూరి కుమార్ పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## బిజిగిరి షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే ఈటల రాజేందర్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గాను సోమవారం మాజీ మంత్రి, తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటి చైర్మన్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. హజ్రత్ సయ్యద్ ఇంకేషావళి దర్గాలోని సమాధులకు చాదర్లు సమర్పించారు. మత గురువు మౌలానా యాసీన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దర్గా కమిటి సభ్యులు ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటి కార్యనిర్వహణ అధ్యక్షుడు మొహమ్మద్ తాఫిక్ హుస్సేన్, దర్గా కమిటి కోశాధికారి మొహమ్మద్ మహమూద్, సభ్యులు అహమ్మద్, లతీఫ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన నియామకం

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని కృషికి విజ్ఞాన కేంద్రంలో జాతీయ బిసి మహిళ సంక్షేమ సంఘం జాతీయ బిసి సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఆది మల్లేష్ ఆధ్వర్యంలో సుక్కల గంగా భవాని కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షురాలు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుంకరి యాదయ్య, జమ్మికుంట బిసి సంఘం మహిళా మండల అధ్యక్షులుగా ఇటికాల స్వరూప ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం మహిళ విభాగం మండల ఉపాధ్యక్షురాలు బిజిగిరి మంజుల నియామక ఉత్తర్వులు జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. క్రిష్ణయ్య ఆదేశాల మేరకు అరగండ్ల ప్రాంతానికి చెందిన బిజిగిరి మంజుల జమ్మికుంట మండలం బిసి మహిళా సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షురాలుగా నియమించారు. ఈ నియామకాన్ని కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్, కరీంనగర్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సుక్కల గంగాభవాని వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్ కురుమ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులకు సహకరించిన బిసి సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ కృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస చారిలకు బిజిగిరి మంజుల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆది మల్లేశం పటేల్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చిగుర్ల శ్రీనివాస్, కురుమ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిసి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధామాస ప్రకారం ముదిరాజ్‌లకు టిక్కెట్లు కేటాయించాలి

-తెలంగాణ ముదిరాజ్ జెఎసి డిమాండ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న ముదిరాజ్ కులస్తులకు రాజకీయంగా తగిన ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ ముదిరాజ్ ఐక్య కార్యచరణ సమితి డిమాండ్ చేసింది. రాష్ట్రంలో దాదాపు 55 నుంచి 60లక్షల మంది ఓటర్లు కలిగి ఉన్న ముదిరాజ్ కులస్తులను విస్మరించి, ఒక్క సీటు కూడా కేటాయించని రాజకీయ పార్టీలు రానున్న ఎన్నికలలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆ సంఘం నాయకులు అన్నారు. సోమవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన తెలంగాణ ముదిరాజ్ సంఘం అధికార ప్రతినిధి ఉప్పం శ్రీనివాస్, ముదిరాజ్ రాష్ట్ర నాయకులు పిడుగు క్రిష్ణ ముదిరాజ్, నాయిని మధునయ్య ముదిరాజ్ తదితరులు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక జనాభా గల ముదిరాజ్‌లను బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పూర్తిగా విస్మరించారని తెలిపారు. ముదిరాజ్ కులస్తులపై ఇంత కఠినంగా వ్యవహరించి, ఆ పార్టీ తగిన ఫలితం అనుభవిస్తునానరు. ఇది ఒక రకమైన కుట్ర పూరితమైన చర్యని కూడా భావించాల్సి వస్తుందని వారు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలోని 119 నియోజక వర్గాలకు గాను 115 సీట్లకు అభ్యర్థులను ప్రకటించారని, అందులో ముదిరాజ్ కులస్తులకు కనీసం ఒక్క టికెట్ కూడా కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దాదాపు 55లక్షల నుంచి 60లక్షల మంది ఓటర్లు పోల్గొని అభ్యర్థుల ఫలితాలు తారు మారు చేసే శక్తి ముదిరాజ్ కులస్తుల ఓటర్లకు ఉన్నదని వారు అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకు ముందుండి అగ్రభాగాన నిలిచారని, పోలీసు కిష్టయ్య లాంటి ఉద్యమకారులు ముదిరాజ్ జాతి బిడ్డలు ఎందరో అమరులయ్యారని గుర్తు చేశారు. ముదిరాజ్ తెలంగాణ ఉద్యమంలో అగ్ర భాగాన ఉండి మా ముదిరాజ్‌లు, ముదిరాజ్ ఆడబిడ్డలు అందరూ కూడా బుట్ట తోపల నెత్తున బోనం పెట్టుకొని ఉద్యమంలో అగ్ర భాగాన పని చేశారని, వారు ఉద్యమ కాలం నాటి పోరాటాన్ని ఉదహరించారు. బిసిడి నుంచి బిసి ఎకు మార్చాలని, దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నామని, ఉద్యమ నేత కెసిఆర్ సానుకూలంగా వ్యవహరిస్తానని హామీ ఇచ్చి ఇంత వరకు ఆ ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముదిరాజ్ జాతి గర్వించదగ్గ బిడ్డ ఈటెల రాజేందర్‌పై కుట్ర పూరితంగా ఎన్ని విధాలుగా ప్రయత్నించిన ఏకతాటిపై నిలిచిన ముదిరాజ్ జాతి ఈటెల రాజేందర్‌ను గెలిపించుకున్నామని, మన జాతి ఐక్యతను దెబ్బ తీసే కుట్రలు చేస్తున్న ఏ పార్టీకైనా రానున్న రోజుల్లో గుణపాఠం చెబుతామని, ముదిరాజ్‌లకు అన్యాయం చేసిన పార్టీలకు, నాయకులకు బుద్ధి చెప్పడం తప్పదని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు ధామాసా ప్రకారంగా అత్యధిక జనాభా గల ముదిరాజ్‌లను గుర్తించి రాజకీయంగా ఎమ్మెల్యే టిక్కెట్లు కేటాయించాలని వారు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ముదిరాజ్ సంఘం నాయకులు అప్పరాజు ప్రభాకర్, నూనె రాజేశం, బర్ల మల్లయ్య, తూడి రాజయ్య, పిట్టల హనుమాన్లు, రావుల స్వరాజ్, పిట్టల కొమురయ్య, అయిలవేన రాజేందర్, గొడుగు రవి, ఒడెల రామస్వామి, చొప్పరి రాయమల్లు, పిట్టల ఇస్తారి, మంద శ్రీనివాస్, పిట్టల కొమురయ్య, పిట్టల మధు, సంపత్ ముదిరాజ్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## నల్ల బ్యాడ్జీలతో మైనింగ్ సిబ్బంది నిరసన

- ఎంవిటిసిల్లో కాంట్రాక్టు ఉద్యోగుల నియామకం వద్దు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి సంస్థకు చెందిన ఎంవిటిసిలలో కాంట్రాక్టు ఉద్యోగులు, అధికారులతో పనులు నిర్వహించటానికి అనుమతి ఇస్తూ యాజమాన్యం జారీ చేసిన సర్క్యూలర్‌కు వ్యతిరేకంగా మైనింగ్ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి, గని మేనేజర్లకు వినతి పత్రాలను అందజేశారు. సోమవారం ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3, వకీలుపల్లి, జిడికె 7ఎల్ఇపి, ఎంవిటిసి, రెస్క్యూ స్టేషన్‌లోని మైనింగ్ సిబ్బంది నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. యాజమాన్యం జారీ చేసిన నష్టదాయకమైన, రక్షణ చర్యలకు విఘాతాన్ని కలిగించే సర్క్యూలర్ ఉపసంహరించే వరకు పోరాడుతామని, సింగరేణి మైనింగ్ స్టాఫ్ అసోసియేషన్ కన్వీనర్ మాదాసి రామమూర్తి గనులపై జరిగిన కార్యక్రమంలో ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. తమకు అనుకూలమైన కొద్ది మంది వ్యక్తులకు ప్రయోజనం కలిగించడానికి ఈ సర్క్యూలర్ తీసుకు వచ్చారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు కూడా ఈ పోరాటంలో భాగస్వామ్యులు కావాలని కోరారు. కార్యక్రమంలో మైనింగ్ స్టాఫ్ అసోసియేషన్ కేంద్ర నాయకులు, ఆర్జీ 2 డివిజన్ నాయకులు, సిబ్బంది నాగెల్లి సాంబయ్య, అనిల్ కుమార్, డి.శ్రీనివాస్, చల్ల రవీందర్ రెడ్డి, మహేష్, కిషన్ రావు, సత్యనారాయణ, వెంకటేష్, సురేందర్, ప్రసన్న కుమార్, మాటేటి సమ్మయ్య, మణికంఠ శ్రీనివాస్, శ్రీకాంత్, కార్తీక్, బి.క్రిష్ణ, రాజన్న తదితరులున్నారు.

# రోజుకు 2లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి

- ఏరియాల జిఎంలతో సమీక్ష సమావేశంలో సింగరేణి సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సెప్టెంబర్ నెలలో రోజుకు 2లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, అదే స్థాయిలో 2.05లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయాలని సింగరేణి సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో జరిగిన అన్ని ఏరియాల జనరల్ మేనేజర్ల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. అలాగే 14.5లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించడానికి వీలుగా ఓబి కాంట్రాక్టర్లతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ ఓబి లక్ష్యాలపై ప్రణాళిక బద్ధంగా ముందుకు పోవాలని అన్నారు. మొత్తం 12 ఏరియాల్లో కొత్తగూడెం, మణుగూరు, రామగుండం 1, 2, 3 ఏరియాల పని తీరు బాగుందని ప్రశ్నించారు. సింగరేణి ఉద్యోగులకు నెల రోజుల్లో 1726 కోట్ల రూపాయల వేజ్‌బోర్డు ఏరియర్స్, ఆ వెంటనే లాభాల వాటా రూ.700 కోట్లు, దీపావళి బోనస్ మరో 300 కోట్ల రూపాయలు చెల్లించడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని, మొత్తం మీద దాదాపు 2800 కోట్ల రూపాయల వరకు చెల్లింపులు చేయనున్నామని వెల్లడించారు. సగటున ఒక్కో కార్మికుడికి సుమారు రూ.6.54లక్షలు అందుకోనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు ఎన్.బలరాం, డి.సత్యనారాయణ రావు, ఎన్‌వికె.శ్రీనివాస్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, అడ్వైజర్ మైనింగ్ డిఎన్.ప్రసాద్, ఫారెస్ట్రీ సురేంద్ర పాండే, ఈడి కోల్ మూవ్‌మెంట్ జె.ఆల్విన్, కార్పొరేట్ వివిధ విభాగాల జిఎంలు ఎం.సురేష్, జక్కం రమేష్, మల్లెల సుబ్బారావు, జి.దేవేందర్, మోహన్ రెడ్డి తదితరులున్నారు.

## మంథనిలో పాలకులు కాలేకపోతున్న బహుజనులు

- బహుజన ఐక్య రాష్ట్ర నాయకుడు భూపల్లి రాజు

ముత్తారం, ప్రభాతవార్త.



మంథని నియోజక వర్గంలో బహుజనులు సంఖ్య అధికంగా ఉన్న పాలకులుగా కాలేపోతున్నారని బహుజన ఐక్య రాష్ట్ర నాయకుడు భూపల్లి రాజు, ముత్తారం మండల అధ్యక్షుడు ఊట్ల శ్రీనివాస్ అన్నారు. ముత్తారం మండల కేంద్రంలో బహుజన ఐక్య సంఘం ఆధ్వర్యంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఐక్య వేదిక సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ముత్తారం మండల బహుజన ఐక్య సంఘం అధ్యక్షునిగా ఊట్ల శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మంథనిలో అల్ప సంఖ్యలో ఉన్న ఓ సామాజిక వర్గం చేతిలో ఈ ప్రాంతం నలిగిపోతుందని, దీంతో అభివృద్ధి ఆమడ దూరంలో మంథని ఉంటుందని అన్నారు. బహుజనులంతా ఏకమై మంథనిలో పాలకులు కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు అనిల్, ముత్తారం మండల బహుజన నాయకులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా ముక్కెర శ్రీనివాస్

పాలకుర్తి, ప్రభాతవార్త.



పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా ఈసాల తక్కళపల్లికి చెందిన ముక్కెర శ్రీనివాస్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ సోమవారం ప్రకటించారు. బసంత నగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎక్కడ మార్పులు, చేర్పులు లేవని, గతంలో ఉన్న విధంగానే కొనసాగింపు జరుగుతుందని, అందులో భాగంగానే ముక్కెర శ్రీనివాస్ మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా కొనసాగు తారని రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. మిగతా కమిటీలు నియమించిన తరువాత అందరి అభిప్రాయం మేరకు నిర్ణయాలు ఉంటాయని అన్నారు. అదేవిధంగా మండలంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, రానున్న సాధారణ ఎన్నికల్లో రామగుండం నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, రాష్ట్రం మొత్తం ఎదురు చూస్తుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, ఎఐసిసి కార్యదర్శి, మంథని శాసన సభ్యులు శ్రీధర్‌బాబు నేతృత్వంలో పార్టీ మరింత బలోపేతంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

## సింగరేణి ఆర్జీ 2 జిఎంను కలిసిన గోదావరిఖని టూటౌన్ సిఐ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణను గోదావరిఖని టూటౌన్



సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సూరం వేణుగోపాల్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిఎంకు సిఐ మొక్కను అందజేశారు. ఏరియా జిఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటి సారి వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, శాంతి భద్రతల విషయాలపై చర్చించారు. వారి వెంట ఆర్జీ 2 ఏరియా సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ ఉన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తాం

- సర్పంచ్ సిరికొండ ప్రేమలత

చందుర్తి, ప్రభాతవార్త.

గ్రామ అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని చందుర్తి సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్ అన్నారు. చందుర్తి గ్రామ పంచాయతీ సుందరీకరణ పనులు చేపట్టిన అనంతరం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రేమలత మాట్లాడుతూ చందుర్తి గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిర్రం తిరుపతి, వార్డు సభ్యులు పిట్టల బాబు, బట్టు మౌనిక, మటకం మమత, తోట రమా, రాగుల సౌమ్య, సంధ్య, మోసిన్, లక్కర్సు శేషి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీలో త్రిముఖ పోటీ

- బరిలో మాజీ మంత్రి సుద్దాల దేవయ్య
- మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ
- బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ
- అభ్యర్థుల ఖరారు కాకపోవడంతో ప్రచారంలో బిజేపి వెనుకంజ

చొప్పదండి ప్రభాతవార్త:





చొప్పదండి నియోజకవర్గంలో అసెంబ్లీ స్థానానికి బారతీయ జనతాపార్టీ నుండి త్రిముఖ పోటీ ఖాయమనిపిస్తుంది. చొప్పదండి నియోజకవర్గంలో గతములో బిజేపి ప్రాబల్యం మోస్తారుగా ఉండేది. శాసనసభ బరిలో ఎవరు దిగిన వారికి పదివేల నుండి పదిహేనువేల ఓటు బ్యాంకు మాత్రమే లభించేది. కాని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ పోటీ సమయంలో చొప్పదండి నియోజకవర్గం నుండి అనూహ్యంగా 52వేల ఓటు బ్యాంకును బిజేపికి మాజీమంత్రి సుద్దాల దెవయ్య సర్పంచ్‌గా తన రాజకీయ ప్రస్థావాన్ని మొదలు చేసి జిల్లా పరిషత్ చైర్మెన్‌గా శాసన సభ్యునిగా రాష్ట్రమంత్రిగా ఎన్నో పదవి బాద్యతలను చెపట్టారు. అప్పటి తెలుగుదేశం పార్టీలో ఆయన క్రీయశీలకంగా గుర్తింపును తెచ్చుకున్నారు. గతంలో చొప్పదండి అసెంబ్లి స్థానం నుండి పోటీ చేసి గెలిచారు. బొడిగె శోభ టిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలువగా టికెట్టు కెటాయింపులో అప్పటి టిఆర్ఎస్ పార్టీ అమేకు మొండి చేయి యువత పలువురు బిజేపి అభిమానులు చేకూర్చారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం రానున్న అసెంబ్లి ఎన్నికల్లో బిజేపి అభ్యర్థులుగా మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ బిజేపి టికెట్టు అశీస్తూ ప్రజలతో మమేకం అయ్యేందుకు ఎవరి ప్రయత్నాలను వారు చేస్తున్నారు. చూపడంతో బిజేపి పార్టీలో చేరారు. చొప్పదండి మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన బత్తుల లక్ష్మినారాయణ గ్రామములో జనరల్ ఎంపిటిసి స్థానం నుండి ఆయన గెలుపొందారు. జిల్లా బిజేపి ప్రధాన కార్యదర్శిగా క్రీయశీలకంగా ఉంటూ, నియోజక వర్గంలో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. మాజీమంత్రి సుద్దాల దేవయ్య పార్టీ అదేశాల మేరకు నియోజకవర్గంలో పర్యటిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. బొడిగే శోభ లక్ష్మినారాయణ సైతం పార్టీ అదేశాలకు కట్టుబడి నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించడంతో వారు ఇప్పటికే ప్రచారంలో దూసుకొని వెళ్తున్నారు. బిజేపి అభ్యర్థులను ప్రకటించకపోవడంతో కాస్త వేనుకంజలో ఉందని పలువురు రాజకీయ విశ్లేషకులు బావిస్తున్నారు. అభ్యర్థులను ప్రకటిస్తే వారు నియోజకవర్గంలో వారి మార్కును సంపాదించుకునే ప్రయత్నంలో ఉంటారని పలువురు విశ్వసిస్తున్నారు. ఇదిలా ఉండగా కరీంనగర్ జిల్లాలో చొప్పదండి, మానకొండూర్ ఎస్‌సి రిజర్వుడ్ నియోజక వర్గాలు కావడంతో బిజేపిలో ప్రాబాల్యం ఉన్న నాయకులు మాజీ మంత్రి సుద్దాల దేవయ్య మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ లు ఉన్నారు. వీరిలో ఒక్కరికి మానకొండూర్ నియోజకవర్గాన్ని కేటాయించే అవకాశాలు కూడా ఉన్నాయని కొందరూ బావిస్తున్నారు. ఏది ఏమైనా ఈ సారి చొప్పదండి బిజేపిలో త్రిముఖపోటీ ఖాయమని అనుకుంటున్నారు.

# గులాబి గూటికి.. ఈదులకంటి..

**-కౌశిక్ సమక్షంలో కారెక్కబోతున్న ఆర్ఎస్ఎస్ నేత**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లాలో విధ్యార్థి దశ నుండి హుజురాబాద్ ప్రాంతంలో ఎబివిపి, ఆర్ఎస్ ఎస్‌లో కొనసాగుతూ విధ్యార్థి ఉద్యమా లకు ఊపిరిపోసిని స్థానిక హుజు రాబాద్ వ్యాపారవేత్త ఈదులకంటి రవీందర్‌రెడ్డి మరో వారం రోజుల్లో గులాబి గూటికి చేరుకుని, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి సమక్షంలో కారెక్కబోతున్నట్లు రవీందర్‌రెడ్డి వెల్లడించారు. ఇంతకాలంగా బిజెపిలో తిరుగులేని నాయకునిగా కొనసాగిన రవీందర్‌రెడ్డి మొదటి సారిగా పార్టీ మారబోతు న్నారు. సోమవారం నాడు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని కలుసు కుని, హుజురాబాద్‌ను పి.వి. నర్సింహరావు జిల్లాగా ఏర్పాటు చేయాలని భారత ప్రధానిగా ఆయన గుర్తింపు ఇక్కడ ఉండాలని, మనమం దరం ఆయనకు ఇచ్చిన కానుక జిల్లా ఏర్పాటే అంటూ రవీందర్‌రెడ్డి ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఒకనాడు హుజురాబాద్ ప్రాంతం వందలాది గ్రామాలతో, స్వల్ప మండలాలతో, వ్యాపార పరంగా ముందు వరుసలో ఉండేదని, ఈ రోజు అన్ని ప్రాంతాలలో ఎక్కడిక్కడ వ్యాపారాలు పుంజు కోవడంతో హుజురాబాద్ ప్రాంతం ఆధారణ లేకుండా పోయిందని, అన్ని మండలాలకు కేవలం 10కిలోమీటర్ల దూరంలో నియోజకవర్గం ఉండడం, అభివృద్ధికి దూరం అవుతున్నదన్నారు. హుజురాబాద్‌ను పి.వి. జిల్లా ప్రకటిస్తే పూర్త వైభవం వస్తుందని, స్వర్గీయ పి.వి.నర్సిహరావు, స్వర్గీయ సింగపూర్ రాజేశ్వర్‌రావు, స్వర్గీయ కేతిరి సాయిరెడ్డిలతో పాటు ఎందరో గొప్ప వాళ్లకు విద్యబుద్దలు నేర్పిన హుజురాబాద్‌ను పివి జిల్లాగా మార్చాలని, ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకు వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేసారు. హుజురాబాద్ నియోజకవర్గం ముఖ్యమంత్రి కేసిఆర్, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిల నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని, అభివృ ద్ధిలో ముందుకు సాగుతున్నదని, ఈ అభివృద్ధిని ఆకాంక్షించి, కొద్ది రోజుల్లో గులాబి పార్టీలో చేరబోతున్నట్లు రవీందర్‌రెడ్డి ప్రకటించారు. ఆయన వెంట హుజురాబాద్ మాజీ జెడ్పిటిసి తోట రాజే ంద్రప్రసాద్, రా ష్ట్ర బిఆర్ఎస్ నాయకులు పొనగంటి మల్లయ్యలతో పాటు పలువురు ఉన్నారు.

# బిఆర్ఎస్‌లో పలువురి చేరిక

చొప్పదండి ప్రభాతవార్త:


మండల పరిధిలోని దేశాయిపేట గ్రామానికి చెందిన పలువురు యువత నాయకులు బిఆర్ఎస్ పార్టీలోచేరారు. ఈ మేరకు గంగాధర మండల పరిధిలోని బూర్గుపల్లిలో గల ఎమ్మెల్యే నివాసంలో శాసనసభ్యులు సుంకె రవిశంకర్ వారికి బిఆర్ఎస్ పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు చంటిబాబుతో పాటు మరో 20 మందికి పార్టీ ఖండువా కప్పారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.




# బెనరాస్,పాండిచ్చేరి యూనివర్సిటీలో సీట్లు సాదించిన మైనార్టీ గురుకులం విద్యార్దులు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాల మానకొండూర్ బాలురకు చెందిన విద్యార్దులు హెచ్.తిరుపతి,హెచ్‌ఈసీ గ్రూప్ 2021-2 వ బ్యాచ్ యూజీసీ సెట్ స్కోర్ ఆధారంగా దేశంలోనే ప్రతిష్టాత్మామైన బెనారస్ హిందూ సెంట్రల్ యూనీ వర్సీటీలో హత్కర్ తిరుపతి, సీఈసీ గూపు 2021-23వ బ్యాచ్ పాండిచ్చేరి సెంట్రల్ యూనీవర్సిటీలో ఇంటిగ్రేటెడ్ పీజి కోర్సులో అడ్మిషన్ పొందారని ప్రిన్సిపాల్ పిడిశెట్టి సంపత్ తెలిపారు. ఈసందర్బంగా విద్యార్దులను అభినందించారు.



# చొప్పదండి వార్త



## పౌష్టికాహారం తీసుకుంటే అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావు

**- ఎంపిపి చిలుక రవీందర్**

చొప్పదండి ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలని దీనివల్ల అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కాకుండా ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుందని ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామ పరిధిలోని నోముల రాజయ్యపల్లి అంగన్‌వాడి కేంద్రంలో పోషణ మాసం సందర్బంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అథితిగా పాల్గోని మాట్లాడారు. అంగన్‌వాడి సెంటర్‌లో ఇచ్చే పాలు, గుడ్లు బాలమృతంతో పాటు అన్ని అహార పధార్థాలు నిత్యం తీసుకుంటే అరోగ్యానికి మంచిదన్నారు. అహారంలో ఎక్కువ పోషక విలువలు ఉన్న పండ్లు పాలు గుడ్లు ఉండే విధంగా అహారాన్ని తీసుకుంటే పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉండడంతో పాటు తల్లికూడా ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడి ఉపాధ్యాయులు సరోజని దేవి, ఆయా సుజాత, ఆశ వర్కర్ మంజుల, పలువురు పిల్లల తల్లులు పాల్గోన్నారు.

## వివాహానికి ఎమ్మెల్యే సతీమణి ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కాట్నపల్లి అనుబంధ గ్రామముమల్లన్నపల్లి గ్రామానికి చెందిన భక్తు వజ్రమ్మ నారాయణ దంపతుల కూతురు వివాహానికి చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ సతీమణి సుంకే దీవేన ఆర్థిక చేయూతనుఅందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ మేరకు వారు నిరుపేదలుఅని తెలియడంతో వివాహ ఖర్చుల కోసం ఐదువేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వై నియోజకవర్గ ఉపాధ్యాక్షులు భక్తు విజయ్‌కుమార్, బిఆర్ఎస్ ఉపాధ్యాక్షులు కడారి వెంకటేష్, కడారి నరేష్, తదితరులు పాల్గోన్నారు

## మంగళపల్లి హైమాక్స్‌లైట్ల ఏర్పాటు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని మంగళపల్లి గ్రామములో జడ్పీటీసీ నిధులతో హై మాక్స్ లైటును ఏర్పాటు చేశారు. దీనిని మాజీ గ్రంథాలయ చైర్మెన్ ఏను గు రవీందర్ రెడ్డి ప్రారం భించారు. ఈ కార్య క్రమంలో జడ్పీటీసీ మా చర్ల సౌజన్య వినయ్‌కుమార్, సిం గిల్ విండో చైర్మెన్‌వెల్మ మల్లారెడ్డి, సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి, నాయకులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, స్వామిరెడ్డి, గాండ్ల లక్ష్మణ్, తదితరులు పాల్గోన్నారు.

# అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**– ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి రాములు డిమాండ్**

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉదో ్యగులకు ఇచ్చిన హామీలనె వెంటనే నెరవేర్చాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి రాములు డిమాండ్ చేశారు. అంగన్వాడీ ఉద్యోగులతో కలిసి సూపర్‌వైజర్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలనె వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో సమ్మెకు పిలుపునిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులపై నిర్లక్ష్య ధోరణి వీడాలని, ఉద్యోగాల్లో ఉన్న అంగన్వాడీ ఉద్యోగులు నిరుపేద కుటుంబాలకు చెందిన వారని, తక్షణమే ప్రభుత్వం వారి డిమాండ్లనె నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందన, మమత, శ్యామల, అంజలి, పద్మ తదితరులు ఉన్నారు.

# వరద బాదితులకు అండగా ఉంటా...

**– బిఆర్ఎస్ అభ్యర్థి చలిమడ లక్ష్మినరసింహరావు**

వేములవాడ ప్రభాతవార్త:



వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎలాంటి నష్టం జరిగినా ప్రజలందరికి అండగా ఉంటానని బిఆర్ఎస్ అభ్యర్థి చలిమెడ లక్ష్మి నర్సింహారావు అన్నారు. వేములవాడ రూరల్ మండలంలోని బొల్లారం, మనుమాజ్‌పేట్, నక్కవాగులను సోమవారం పరిశీలించారు. బొల్లారంలో పంట భూములు కోల్పోయిన ఇద్దరు మహిళలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వరద ప్రభావంతో నష్టపోయిన వారందరికి న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రి కేటిఆర్ ఎమ్మెల్యే రమేష్ బాబు కు దృష్టికి తీసుకెళ్లి సత్వర న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ జడ్పీ చైర్మెన్ తీగల రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**– జడ్పిటిసి నాగం కుమార్**

చందుర్తి, ప్రభాతవార్త.



భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో సోమవారం ఆయన మాట్లాడుతూ వర్షాల వల్ల ప్రమాదాలు జరగకుండా రైతులు, ప్రజలందరూ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వర్షాల నేపథ్యంలో ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, పిల్లలను చెరువులు, కుంటల వద్దకు పంపవద్దన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు శిథిలావస్థలో ఉన్న గృహాల్లో ఉండవద్దని కోరారు. వర్షాలకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి లేదా అధికారుల దృష్టికి తీసుకు రావాలని అన్నారు.

# జనహిత కార్యక్రమానికి దరఖాస్తులు నిల్

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జనహిత కార్యక్రమానికి దరఖాస్తులు రాలేదని తహశీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. భారీ వర్షం కారణంగా దరఖాస్తులు సమర్పించేందుకు ప్రజలు రాలేకపోయారు. వర్షం కారణంగా జనవానికి పూర్తి స్థాయిలో అధికారులు కూడా హాజరు కాలేదు.

# సూర్య ఫార్మ్ స్టే రిసార్ట్‌ను ప్రారంభించిన మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు

వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్‌లో బాజపా జిల్లా అద్యక్షులు ప్రతాప రామకృష్ణ ఎస్టేట్‌లో నిర్మించిన సూర్య ఫార్మ్‌స్టే రిసార్ట్‌ను సోమవారం మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మోడి నేతృత్వంలో దేశంలో అనేక కొత్త సంస్కరణలకు తీసుకొస్తున్నారని చెప్పారు. ఒకేదేశం ఒకే ఎన్నిక పైన చర్చ జరుగుతుందన్నారు. భారత ప్రధాని మోడి నేతృత్వంలో ప్రపంచంలోనే భారతదేశం విశ్వ గురువుగా నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అద్యక్షులు ఆది శ్రీనివాస్, సెస్ డైరెక్టర్‌నామాల ఉమా లక్ష్మిరాజం, బిజేపి రాష్ట్ర నాయకులు కటకం మృత్యుంజయం, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా కవి గాయకుడు పొద్దుపొడుపు జన్మదిన వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ ప్రముఖ కవి, గాయకుడు యూట్యూబ్ స్టార్ బతుకమ్మ సాంగ్స్ ఫేమ్ పొద్దుపొడుపు శంకర్ జన్మదిన వేడుకలను తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు ఎడమల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన పాటల ద్వారా ప్రజలను చైతన్యవంతులు చేయడం లో పొద్దుపొడుపు కృషి వెలకట్టలేనిదన్నారు. బంగారు తెలంగాణయే లక్ష్యంగా తన ఆటపాటలతో తెలంగాణ ప్రజలను ఉర్రూతలూగిస్తున్న పొద్దుపొడుపు శంకర్ మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారులు ఎడమల శ్రీధర్‌రెడ్డి, గుగ్గిళ్ళ పర్శరాములు, శ్రీరాముల రామచంద్రం, వంతడపుల గణేష్, గడ్డం శ్రీనివాస్, అనుముల శిరీష, పొత్తూరి రాజు, గడ్డం దేవయ్య, పూడూరి సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, కిన్నెర శ్రీలత, అంతడుపుల లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ జన్మదిన వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బండి దేవదాస్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం బండి దేవదాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ తంగళపల్లి మండల అధ్యక్షులు రాజన్న, డైరెక్టర్లు బైరి ప్రభాకర్, బండి దేవేందర్ యాదవ్, జాగృతి మండల అధ్యక్షులు కందుకూరి రామగౌడ్, కట్ట రవి కుమార్, సిఈవో నరేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

# బొల్లారం చెక్ డ్యామ్ ఎత్తును వెంటనే తగ్గించాలి

వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామంలో చెక్ డ్యామ్ ఎత్తును వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అద్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన బొల్లారం వాగు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్యాముల నిర్మాణంలో అవగాహన లేకుండా ఎత్తు పెంచడం వల్ల పంట భూములు కొతకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చెక్‌డ్యాం ల ఎత్తులను తగ్గించి ప్రజలకు సత్వర సహాయం అందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలందరికి న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

# రాజన్నను దర్శించుకున్న బిఆర్ఎస్ అభ్యర్థి చలిమెడ లక్ష్మినర్సింహరావు

వేములవాడ ప్రభాతవార్త:

దక్షిణకాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామిని సోమవారం వేములవాడ బిఆర్ఎస్ అభ్యర్థి చెలిమెడ లక్ష్మినరసింహరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి కోడెమొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం ఇవ్వగా ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ కౌన్సిలర్లు నిమ్మచెట్టు విజయ్, బిఆర్ఎస్ నాయకులు గూడూరు మధు తదితరులు పాల్గోన్నారు.

# చందుర్తి మండలంలో భారీ వర్షం

చందుర్తి, ప్రభాతవార్త.



గత రెండు రోజుల నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చందుర్తి మండలంలో చెరువులు, కుంటలు పూర్తి స్థాయిలో నిండి మత్తడి దూకుతున్నాయి. రామన్నపేట-చందుర్తి గ్రామాల మధ్య మత్తడి దూకడంతో కల్వర్టుపై నుంచి నీళ్లు ప్రవహించడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. అలాగే బండపల్లి బావసాయి పేట గ్రామాల మధ్య కల్వర్టుపై నుంచి నీళ్లు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామస్తులు, ప్రయాణికులను నీటి ప్రవాహం నుంచి బయటకు దాటించారు. భారీ వర్షాలకు పత్తి చేనులో నీళ్లు నిలవడంతో పంటలకు నష్టం వాటిల్లింది. ఏదిఏమైనా భారీ వర్షాలకు మండలంలో చెరువులు,కుంటలు పూర్తి స్థాయిలో నిండిపోయాయి.

## బిఆర్ఎస్‌లో పనిచేయాలంటే అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలి

మంథని - ప్రభాతవార్త

బిఆర్ఎస్ అదిష్టానం ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు కట్టుబడి పపిచేయాలని గ్రూపురాజకీయాలు చేయటం అధిష్టానానికి వ్యతిరేకంగా నిర్ణయాలు చేయటం లాంటివి చేసేవారు పార్టీన వీడి వెళ్లాలని అసలైన తెలంగాణ ఉద్యమ కారులందరు అధిష్టానం నిర్ణయించి టికెట్ ఇచ్చిన పుట్ట మధు వైపు ఉన్నారని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నాయకులు ఎక్కేటి అనంతరెడ్డి, కావటి సతీష్, గోగుల రాజిరెడ్డి అన్నారు. సోమవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి మేలు చేయటానికి ఉద ్యమ పార్టీ ద్రోహులందరు ఒక్కచోటికి చేర్చి చల్లా నారాయణరెడ్డి బిఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసేవిధంగా వ్యవహరిస్తున్నాడని వారు పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీలో పనిచేయాలనుకుంటే అధిస్టానం నిర్ణయానికి కట్టుబడి పనిచేయాలని లేదంటే పార్టీనుండి వెళ్లిపోవాలన్నారు. నారాయణరెడ్డి ఏర్పాటుచేసి సమావేశంలో వేదికపైన కూర్చున్నవారికి ఎవరికి తెలంగాణ ఉద ్యమంలో పనిచేసి చరిత్ర ఉందా అన్నారు. అసలైన తెలంగాణ ఉద్యమకారులందరు నియోజకవర్గం ఇంఛార్జీ పుట్ట మదు వెంట ఉన్నారని పార్టీ నిర్ణయించి



అభ ్యర్ధి పుట్ట మదు విజయం కోసం తాము పనిచేస్తామన్నారు. చల్లా నారాయణరెడ్డి అన అస్తులను, భూములను కాపాడుకోవటానికి బిఆర్ఎస్ చేరాడని తెలంగాణ ఉద్యమ సమంలో ఉద్యమకారులపైన కేసులు పెట్టిన చరిత్ర నారాయణరెడ్డికి ఉందన్నారు. ఈ సమావేశంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు వేలు ్ఎల గట్టయ్య కుంట బ్రద్రి, మంథని విజయ్‌కుమార్, పోయిల బాపు, దేవళ్ల విజయ్‌కుమార్, కాసిపేట రామన్న, రమేష్, గందసిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్దికి చేయూతనందిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

మంథని రూరల్ - ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్తికాభివృద్దికి అనేక రకాలుగా చేయూతనందిసు ్తదని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. సోమవారం మండలంలోని విలోచవరం గ్రామంలో గౌతమి మండల సమాఖ్య ఆద్వర్యంలో రూ.5లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన పిండిగిర్నిని జిల్లా అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వార ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకుని ఆర్థికంగా బలపడాలని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు మహిళల ఆర్థికాబివృద్ది గురించి పట్టించుకోలేదన్నారు. ప్రతి



మహిళ ప్రభుత్వం అందించే ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, ఎంపిడివో రమేష్, ఎపిఎం పద్మతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఖానాపూర్ గ్రామస్థులు

మంథని రూరల్ - ప్రభాతవార్త

మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు సోమవారం జడ్పీ చైర్మన్ పుట్ట మధు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ చేరారు. రాజగృహాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ది పనులతో పాటు నియోజకవర్గంలో పుట్ట మదు చేపట్టుతున్న అభివృద్ది పనులను చూసి ఆకర్షితులై తాము పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.



రాబోయే ఎన్నికల్లో పుట్ట మధును గెలిపించుకోవటానికి తాము కృషిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్‌తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుండి అఖిరా హాస్పిటల్‌లో ఉచిత మెదడు, వెన్నముక ఆపరేషన్లు

### -అఖిరా హాస్పిటల్, ఆంకం భరత్

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:

అఖిరా హాస్పిటల్ 6 వసంతాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పేద నిరుపేద ప్రజలకు ఉచిత మెదడు, వెన్నుముక ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు అఖిరా హాస్పిటల్ చీఫ్ ఇంచార్జ్ ఆంకం భరత్ తెలిపారు. సోమవారం నగరంలోని అఖిరా హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తల, మెడ, వెన్నుముక నొప్పులు, డిస్క్ సమస్యలతో బాధపడుతున్న పేద నిరుపేద కుటుంబాల వారికి ఉచితంగా మెదడు, వెన్నుముక ఆపరేషన్లు ప్రముఖ న్యూరో సర్జన్(మెదడు, వెన్నుముక) వైద్యులు డాక్టర్ డి.రాజశేఖర్ ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 4వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆపరేషన్లు ఉచితంగా చేస్తామని తెలిపారు. ఈ సదవాకాశాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 6 సంవత్సరాలుగా కార్పొరేట్ స్థాయి అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. నాణ్యమైన వైద్యం అందించడంతో అఖిరా హాస్పిటల్ ముందంజలో ఉందన్నారు. మరిన్ని వివారాలకు 9959545555 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి


మోతె, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను సెప్టెంబర్ 10 నుండి 17 వరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. సోమవారం మోతె గ్రామశాఖ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నాడు తెలంగాణ ప్రాంతంలో భూస్వాములకు, దొరలకు, రజాకార్లకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు వీరోచితంగా పోరాటం చేశారని అన్నారు. అధిక ధరలు, నిరుద్యోగ సమస్యలపై వారం రోజులపాటు నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని కేంద్ర కమిటీ నిర్ణయించిందన్నారు. రానున్న ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం కలిసి ఐక్యంగా పోటీ చేస్తామన్నారు. అనంతరం సీపీఎం పార్టీ నూతన గ్రామ కార్యదర్శిగా దోసపాటి పెద్ద శ్రీనును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీపీఎం గ్రామ నాయకులు దోసపాటి వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ



సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు గుంటగాని యేసు, చర్లపల్లి మల్లయ్య, సీపీఎం గ్రామ కార్యదర్శి నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణ పకడ్బందీగా నిర్వహించాలి

మంథని - ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణలో శాంతిభద్రతల విషయంలో పోలీసు, ఎక్సైజ్ అధికారులు పకడ్బందీగా విధులు నిర్వహించాలని మంథని నియోజకవర్గం ఎన్నికల అధికారి ఆర్డీవో హనుమ నాయక్ అన్నారు. సోమవారం మంథని ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల నిర్వాహణలో శాంతిభద్రతల అంశంపైన నియోజకవర్గంలోని పోలీసు, ఎక్సైజ్ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలోని పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల పరిధిలోని పోలీసు అధికారులు, ఎక్సైజ్ అధికారులు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాల్సి ఉంటుందని దీని వ విషయంలో ఎన్నికల సంఘం నుండి వచే ్చ అదేశాలను ఎప్పటికప్పుడు అమలు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశానికి గోదావరిఖని టాస్క్‌ఫోర్సు ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని ఏసిపి తుల శ్రీనివాస్‌రావు, కాటారం డిఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, మంథని సిఐ సతీష్, కాటారం డివిజన్ పోలీసు అధికారులతో పాటు నియోజకవర ్గం ఎక్సైజ్‌అధికారులు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ వికాస సమితి ఉపాధ్యక్షున్ని సన్మానించి సింగిల్‌విండో చైర్మన్

మంథని - ప్రభాతవార్త



గోదావరిఖని ప్రాంతానికి చెందిన ప్రముఖ కవి, రచయిత తెలంగాణ వికాస సమితి ఉపాధ్యక్షుడు మల్లోజ్జల విజయానంద్‌ను సోమవారం మంథని సింగిల్ విండో సొసైటీలో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మానించారు. మంథని సొసైటీకి మొదటిసారిగా వచ్చిన విజయానంద్‌ను చైర్మన్ సన్మానించారు. ఈ సందర్బంగా చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ విజయానంద్ కవిగా,రచయితగా వక్తగా చాలా మందికి సుపరిచితమనా ్నరు. తన ప్రసంగాలతో ఎంతోమందిని మంత్రముగ్దుల్ని చేశారనా ్నరు. ఈ కార ్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, డైరక్టర్లు ఆకుల రాజబాబు, పెద్దిరాజు ప్రభాకర్, కొత్త శ్రీనివాస్, దేవళ్ల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా

ఆత్మకూర్ఎస్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:

పంటలకు అవసరమైనటువంటి ఎరువులను ప్రాథమిక వ్యవసాయ సహకారి సంఘాల ద్వారా రైతులకు అందిస్తున్నామని జిల్లా వ్యవసాయ అధికారి డి. రామారావు నాయక్ తెలియజేశారు. సోమవారం మండలంలోని నెమ్మికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను సందర్శించి ఆయన మాట్లాడారు. నెమ్మికల్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఆదివారం సాయంత్రం వచ్చిన 444 బస్తాల యూరియాను సోమవారం ఉదయం రైతులకు ఇవ్వడం జరిగింది. సోమవారం 333 బస్తాల యూరియాను తెప్పించనున్నట్లు తెలిపారు. ఏపూరు గ్రామంలో పీఏసీఎస్ కేంద్రంలో 333 బస్తాల యూరియా అందుబాటులో ఉన్నదని, ఇక్కడ కూడా రైతులకు యూరియాను అందించడం జరుగుతుందన్నారు. కావున మండలంలో రైతులకు ఎలాంటి యూరియా కొరత లేకుండా ఎప్పటికప్పుడు సరఫరా చేస్తామని తెలిపారు. రైతులు తప్పనిసరిగా బయోమెట్రిక్ ద్వారా యూరియా కొనుగోలు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. దివ్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ లక్ష్మారెడ్డి, రాము, శ్రీకాంత్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో గులాబీ జోరు... ప్రతిపక్షాల బేజారు

- హుజురాబాద్ లో కౌశిక్ రోడ్ షో గులాబీ దళంలో ఫుల్ జోష్
- గులాబీ గర్జనతో ప్రతిపక్షాల్లో మొదలైన ప్రకంపనలు
- రూటు మార్చిన యువనేత కౌశిక్
- కౌశిక్ తంత్రం అభివృద్ధి మంత్రం



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
ఎన్నికలు వేగంగా సమీపిస్తున్న వేళ ఇప్పటికే బిఆర్ఎస్ అభ్యర్థిగా తన స్థానాన్ని పదిలం చేసుకున్న ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ లో వేడిని పుట్టించి ప్రత్యర్థులకు సవాల్ చేశారు. ఈనెల 2న శనివారం హుజురాబాద్ లో తన రాక సందర్భంగా మరోసారి తన సత్తాచాటారు. వేలాది మంది నాయకులు, కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి ప్రత్యర్థుల గుండెల్లో దడ పుట్టించారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా తన పేరు ఖరారైన తర్వాత మొదటి సారి హుజురాబాద్ కు వచ్చిన యువనేత కౌశిక్ కు పార్టీ శ్రేణులు ప్రజల నుండి అపూర్వ స్వాగతం లభించింది. వేల సంఖ్యలో పార్టీ శ్రేణులు, ప్రజలు కౌశిక్ కు స్వాగతం చెప్పేందుకు వచ్చారు. నేల ఈనిందా అన్న రీతిలో జనం వచ్చారు. హుజురాబాద్ మొత్తం గులాబీమయమైంది. పరకాల క్రాస్ నుండి హుజురాబాద్ అంబేద్కర్ కూడలీ వరకు ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీకి మాజీ ఎంపి, ప్రణాలిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ హజరయ్యారు. వేలాది మంది తో అంబేద్కర్ కూడలీలో గులాబీ గర్జన ను తలపించింది. పట్టణమంతా గులాబీమయమైంది. ఎక్కడ చూసిన గులాబీ జెండాలు హోర్టింగులతో సందడి చేశారు. బాణాసంచా కాలుస్తూ, కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీని తలపించారు. హుజురాబాద్ లో శనివారం జరిగిన ర్యాలీ ప్రతిపక్షాల వెన్నులో చలి, వణుకు పుట్టించిందని, కౌశిక్ నాయకత్వంలో హుజురాబాద్ గులాబీ కోటగా మళ్ళీ రూపుదిద్దుకుందని, తాము ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని సంకేతాలతో పాటు గెలుపు మాదేనని ఇచ్చిందని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యనించారు.

యువనేత ఎమ్మెల్సీ, మండలి విప్, బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి తన రూట్ మార్చారు. ఎప్పుడు ప్రతిపక్షాలపై తనదైన శైలిలో విరుచుకుపడే కౌశిక్ శనివారం జరిగిన ర్యాలీలో ప్రతిపక్ష నేతలపై విమర్శల వేడిని తగ్గించారు. అభివృద్ధి మంత్రం పఠించారు. హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్ళా అనే భరోసా కల్పించారు. తన ప్రసంగంలో మొత్తం అభివృద్ధి అంశాలే ఉండడం గమన్హారం. ఆయన ఇచ్చిన హామీలపై ప్రజల నుండి విశేష స్పందన కనిపించింది. మోడల్ చెరువు, నాయిని చెరువు హామీలు, స్టేడియం ల నిర్మాణం, అండర్ పాస్ ల నిర్మాణం, ఔటర్ రింగ్ రోడ్ హామీలు జనాన్ని కట్టిపడేశాయి. చిలుక వాగుపై వంతెన నిర్మాణం, అన్ని కుల సంఘాలకు కమ్యూనిటి భవనాల నిర్మాణం, జమ్మికుంట ను వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దడం, అర్ అండ్ బి అతిథి గృహాలు, మిని అసెంబ్లీ తరహాలో జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీ కార్యాలయాల ఏర్పాటు, ఇల్లందకుంటను టెంపుల్ సిటిగా ఏర్పాటు, ఇల్లందకుంటలో ఎమ్మార్వో, ఎంపిడివో, పోలీస్ స్టేషన్ భవనాలు, చల్లూరు, శనిగరం, వావిలాల ను కొత్త మండలాలుగా ఏర్పాటు, కల్వల ప్రాజెక్టు తదితర హామీలు జనాన్ని ఆకర్షించాయి. ప్రస్తుత ఎమ్మెల్యే కు 7 సార్లు అవకాశం ఇచ్చారని, తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే ఖచ్చితంగా జనానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని, మడమ తిప్పకుండా పనిచేసి చూపిస్తానని కౌశిక్ అన్నప్పుడు జనం నుండి మంచి స్పందన వచ్చింది. తనకు ఒక్కసారి అవకాశం కల్పిస్తే కార్యకర్తలను కడుపులో పెట్టుకుని చూసుకుంటానని, ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని కౌశిక్ ఉద్వేగంగా అనడం అందరిని కట్టిపడేసింది. శనివారం పెద్ద ఎత్తున జరిగిన ర్యాలీలో కౌశిక్ రెడ్డి తీరు జనాన్ని ఆకర్షించిందని, ఆయన తీరు ఒక మెచ్యూరిటీ, పరిపక్వత కలిగిన నాయకున్ని తలపించిందని, ఒకసారి గెలిచి హుజురాబాద్ ను మరో సిద్ధిపేటలా చేయాలనే ఫైర్ ఆయనలో కనిపించిందని, ఇలాగే ఆయన జనాన్ని ఆకర్షిస్తూ ముందుకు వెళ్ళే భారీ విజయం తథ్యమని సీనియర్ రాజకీయ విశ్లేషకులు పేర్కొన్నారు. జనాల్లో ప్రతిపక్ష నేత ఈటల రాజేందర్ పట్ల ఆసక్తి సన్నగిల్లిందని, ఆయన పట్ల ప్రస్తుతం ఎలాంటి సానుభూతి లేదని, కౌశిక్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో విజయం సాధించడంతో పాటు, హుజురాబాద్ అభివృద్ధి పై ఆయన చిత్తశుద్ధితో ఉన్నారన్నది సృష్టమవుతోందని, ఆయన ఇచ్చిన హామీలు కూడా హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి దోహదపడుతుందని, అవి అవసరమని, అవి కార్యరూరం దాల్చాల్సిన అవసరం ఉందని, ఎలాగు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, ఇక్కడ కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే గా గెలిస్తే, తప్పకుండా అవి సాధ్యమవుతాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా బిఆర్ఎస్ ర్యాలీ, రోడ్ షో విజయవంతం కావడంతో పాటు కౌశిక్ రెడ్డి అభివృద్ధి మంత్రం హుజురాబాద్ రాజకీయాల్లో గులాబీ పార్టీకి కొత్త జోష్ తెచ్చాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

## మైనార్టీ బందు కాదు, గంగుల బందు

**-పేద ముస్లింలకు మొండి చేయి చూపి,**
**బీఆర్ఎస్ మైనార్టీ నేతలకే రాయితీ రుణాలు**



*కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:*
కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ మైనార్టీ నాయకులకే లోన్లు వచ్చాయని, ముఖ్యంగా కరీంనగర్ టౌన్‌లో 164లో దాదాపు 114 మంది బిఆర్ఎస్ మైనార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మిగతావి ఎంఐఎం కార్పొరేటర్ల అనుచరులకే మైనార్టీ బందు లోన్లు ఇచ్చారని, పేద ముస్లింలకు మొండి చేయి చూపించారని, ఇది మైనార్టీ బందు కాదు మంత్రి గంగుల కమలాకర్‌కు గులాంగిరి చేసే వాళ్ల బంధు అని చెప్పుకోవచ్చని, మైనార్టీ బందు కాస్త బీఆర్ఎస్, ఎంఐఎం ఫ్రెండ్లీ ఫెవికాల్ ఎలక్షన్ బంధంగా మారిందని ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి ప్రభుత్వ అక్రమ పాలసీ విధానంపై ధ్వజమెత్తారు. సోమవారం జోజిరెడ్డి ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ.. రెక్కలు ముక్కలు చేసుకొని, లోన్లు వస్తాయని, కేసీఆర్ ప్రభుత్వ ప్రకటనతో, కోటి ఆశలతో వందల రూపాయలు ఖర్చు పెట్టి మైనార్టీ సబ్సిడీ లోన్ల కోసం పేద ముస్లింలు దరఖాస్తులు చేసుకుంటే ప్రభుత్వం ఇస్తుందనుకున్నా మైనార్టీ రూ.లక్ష సబ్సిడీ లోన్ కాస్త బిఆర్ఎస్ పార్టీ నాయకులకు వరంగా మారింది అని అననఆనరు. 100శాతం సబ్సిడి రూ.లక్ష అర్హులు కేవలం బిఆర్ఎస్ పార్టీ నాయకులే మన మున్సిపల్, ఎంపీడీఓ శాఖల అధికారులకు, ప్రభుత్వ పెద్దలకు కనిపించడం హాస్యాస్పదంగా మారింది. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకో కరీంనగర్‌లో మంత్రి గంగులకు హాటావో తెలంగాణకో కరీంనగర్‌కో బాచావో అనే నినాదంతో ముస్లింలు బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఓటు వేయాలన్నారు. బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ వచ్చాక అత్యధికంగా నష్టపోయింది ముస్లింలే అని, ఇదే బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ముస్లింలకు మచ్చిక చేసుకుని రూ.లక్ష లోన్ల పేరిట, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులకి ఇచ్చి మోసం చేస్తున్న విధానాన్ని తెలుసుకొండని, మరొకసారి బిఆర్ఎస్ వస్తే మన ముస్లింల జీవితాలు ఎలా ఉంటాయో పసిగట్టాలని పిలుపునిచ్చారు.

## 14న కనకదుర్గ అమ్మవారి జాతర

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*
హుజూర్‌నగర్ పట్టణంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో నిర్వహించే ముత్యాలమ్మ జాతర ఈనెల 10న (ఆదివారం), 11 (సోమవారం) తేదీలలో జరపాలని సోమవారం ముత్యాలమ్మ జాతర కమిటి నిర్ణ యించింది. ఈనెల 7న(గురువారం) పట్టణంలో సల్లకుండ ఎత్తే కార్యక్రమం ద్వారా జాతర ప్రారంభమై 10న పెద్ద ముత్యాలమ్మ తల్లికి, 11న చిన్న ముత్యాలమ్మ తల్లికి..14న కనకదుర్గమ్మ అమ్మవారికి ఉత్సవాలు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. పట్టణ ప్రజలందరు ముత్యాలమ్మ జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ జాతర ఉత్సవ కమిటి సభ్యులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## జిఎం స్పోర్ట్స్‌కు సన్మానం

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



జిఎం స్పోర్ట్స్ కార్పొరేట్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన జిఎం ప్రసాద్‌ను సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు స్టోర్స్ మెటీరియల్ ఇష్యూస్ తదితర విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నరసింహారావు, డిజిఎం స్టోర్స్ సుజన్ మెహ్రా, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ తదితరులున్నారు.

## టిబిజికెఎస్ అధ్యక్షున్ని పరామర్శించిన నాయకులు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



టిబిజికెఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ బి.వెంకట్రావ్ ఎడమ పాదం ఫ్రాక్చర్ అయి హైదరాబాద్‌లోనివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా, ఆయనను టిబిజికెఎస్ నాయకులు సోమవారం కలిసారు. ఈ సందర్భంగా ఆయన యోగ క్షేమాలను అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ జాహిద్ పాషా, రామగుండం నియోజక వర్గ సమన్వయ కమిటీ సభ్యులు పోలాడి శ్రీనివాస రావు, ఎస్‌కె.ఖాసీం, రౌతు లక్ష్మినారాయణ, ప్రసాద్ తదితరులున్నారు.

## ధ్వజ స్తంభ పునర్ ప్రతిష్ఠాపన మహోత్సవం

*గోదావరిఖని, ప్రభాతవార్త.*
గోదావరిఖని పవర్ హౌస్ కాలనీలోని శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయ ధ్వజ స్తంభ పునర్ ప్రతిష్టాపన సోమవారం జరిగింది. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మనాలీ దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆలయ కమిటీ వారికి రూ.51వేలను విరాళంగా అందించారు. ఆలయ ధ్వజస్తంభ పనర్ ప్రతిష్టాపన కార్యక్రమం, అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. రామగుండం నియోజక వర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, యోగ క్షేమాలతో, సుఖ సంతోషాలతో కలకాలం వర్ధిల్లాలని, ఆ భగవంతుని చల్లని చూపు నియోజక వర్గ ప్రజలపై ఉండాలని ఈసందర్భంగా స్వామివారిని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మనాలీ దంపతులు వేడుకున్నారు. ఆలయ కమిటీ నిర్వహకులతోపాటు ప్రజలు, భక్తులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను వీధి వ్యాపారులు దరఖాస్తులు చేసుకోవాలి





- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో గల వీధి వ్యాపారులకు,వారి కుటుంబ సభ్యులకు కేంద్ర ప్రభుత్వ పథకాల మంజూరికై ప్రతి మున్సిపాలిటీ కార్యాలయంలో పట్టణ స్థాయి శిబిరాలు తేది ఈనెల 4 నుండి 12వ తారీఖు వరకు నిర్వహించనున్నారని,ఇట్టి శిబిరాలకు వీధి వ్యాపారులు,వారి కుటుంబ సభ్యులు హాజరై ప్రభుత్వ పథకాలకు ధరఖాస్తు చేసుకొని లబ్ది పొందాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో వీధి వ్యాపారులకు,వారి కుటుంబ సభ్యులకు కేంద్ర పథకాలు మంజూరు అనే కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రోగ్రాం పేరు పట్టణ ప్రగతి-స్వానిధి సే సమృద్ధి అని తెలిపారు.ఈ క్రింది పథకాల ద్వారా చాలా ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు.ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన,ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన,పిఎం సురక్ష భీమా యోజన,నైపుణ్యం లేని కార్మికుల నమోదు,పిఎం శ్రమ యోగి మంధన్ యోజన,వన్ నేషన్ వన్ రేషన్ కార్డు,జననీ సురక్ష యోజన,పిఎం మాతృ వందన్ యోజన,ఈ కలెక్టర్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు సంబంధిత శాఖ అధికారులకు సూచనలు జారీ చేశారు.ఈ శిబిరాల్లో మెప్మా అధికారులు,మున్సిపల్ కమీషనర్‌లు, వైద్య శాఖ,పౌరసరఫరాల శాఖ,బ్యాంకు అధికారులు, మహిళా శిశు సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## నేమ్ బోర్డ్సలలో తెలుగు,ఇంగ్లీష్‌తో పాటు

# ఉర్దూ భాష కూడా ఉండాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వ కార్యాలయాల్లో నేమ్ బోర్డ్సలలో తెలుగు,ఇంగ్లీష్‌తో పాటు ఉర్దూ భాషకు కూడా ప్రాధాన్యత కనిపించేలా చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు స్వయంగా ధరఖాస్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో నేమ్‌బోర్డులు సాధారణంగా తెలుగు,ఇంగ్లీష్‌లలో వివిధ శాఖల అధికారులు తయారు చేయించి నేమ్‌బోర్డ్సు పెట్టుకుంటారని ఇందులో భాగంగానే ఉర్దూ భాష కూడా ప్రాధాన్యత కనపడే విధంగా చూడాలన్నారు.ప్రజా సంబంధించిన సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి ఏర్పాటు చేసినట్లు వివిధ సమస్యలపై (12) ధరఖాస్తులు వచ్చాయని,సంబంధిత అదికారులు పరిశీలించి పరిష్కరించుటకు వీలు కలిగిన ధరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని ,లేనిచో వాటిని ఎందుకు పరిష్కరించలేమో ధరఖాస్తుదారునికి అర్థం అయ్యేలా చెప్పాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే

- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే నిర్వహించడం జరుగుతుందని అన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ప్రజల నుండి వినతులు,15 దరఖాస్తులను జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ భూ తగాదాలు అస్థి తగాదాలు విషయంలో చట్ట ప్రకారం నిబందనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కరం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షంచుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామనాన్నరు.ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తునే అసాంఘిక శక్తులు నేరస్థులపట్ల కఠిన వైఖరి అవలంభిస్తు శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చేస్తామని అన్నారు. గ్రీవెన్స్‌డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పి తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజావాణి దరఖాస్తులను అధికారులు సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ ప్రజావాని దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జిలను క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజలు, తదితరులున్నారు.

# ఆప్తా సేవలు అమోఘం

- భారతీయ సంస్కృతి, సనాతన ధర్మాన్ని చాటి చెప్పడం అభినందనీయం
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం అందిస్తూ అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్(ఆప్తా) చేస్తున్న సేవలు అమోఘమని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కొనియాడారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో భారత సంస్కృతి, సనాతన ధర్మాన్ని పెంపొందించడం అభినందనీయమన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న బండి సంజయ్ కుమార్ అట్లాంటలో కొనసాగుతున్న ఆప్తా నిర్వహించిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ.. ఆపదలో ఆపన్నహస్తం అందిస్తూ అనేక సేవలందిస్తున్న ఆప్తా సంఘం సమావేశానికి హాజరు కావడం ఆనందంగా ఉందని, భారత సనాతన ధర్మాన్ని



ప్రపంచానికి చాటిన వివేకానందస్వామి స్ఫూర్తితో ఆప్తా నాయకులు భారతీయ సంస్కృతి, సనాతన ధర్మాన్ని చాటి చెబుతుండటం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండారు శాంతికుమార్, రాష్ట్ర కార్యదర్శి బొమ్మ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల సింహగర్జన పోస్టర్‌ను

# ఆవిష్కరించిన మంత్రి గంగుల

**కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త :** సెప్టెంబర్ 10వ తేదీన హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌చే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సింహగర్జనను ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాము, ప్రధాన కార్యదర్థి దుగ్గలి శ్రీధర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరి గాజె రమేష్, మహిళా అధ్యక్షురాలు అరుణ, జీఎస్ ఆనంద్, రమేష్‌గౌడ్, మంద వెంకన్న, మురళి, ప్రశాంత్, సతీష్, గాజె ప్రజోత్, తిరుపతి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి కార్యక్రమానికి 145 ఫిర్యాదులు

- అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** జిల్లాలో ప్రజాసమస్యల పరిష్కారం దిశగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా 145 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతా నుండి వచ్చిన 145 మంది నుండి ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. సమస్యల పరిష్కారం కొరుతూ వచ్చే అర్జీదారులు ద్వారా వారి సమస్యల గురించి తెలుసుకుంటూ, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 145 ఫిర్యాదులను స్వీకరించగా అందులో కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 15, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 11, కరీంనగర్ రూరల్ తహసిల్దార్ కార్యాలయానికి 10, తహసిల్దార్ కొత్తపల్లి కార్యాలయానికి 9 ఫిర్యాదులు రాగా మిగిలిన శాఖలన్నింటికి కలిపి 100 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీకిరణ్, కరీంనగర్ ఆర్డిఓ కె.మహేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## రామగుండం కమీషనరేట్‌లో

# నిషేదాజ్ఞల కొనసాగింపు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం కమీషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై, డీజే, డ్రోన్‌లపై నిషేదాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ ఒక ప్రకటనలో తెలిపారు. మద్యం ప్రియుల ఆగడాలకు కళ్లెం వేయడంతోపాటు ప్రజల భద్రత, రక్షణ కోసం బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేదాజ్ఞలను పొడగిస్తున్నట్లు, చిన్న పిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ధ కాలుష్యం నుంచి కాపాడేందుకు డీజే, డ్రోన్‌లపై నిషేదాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ నిషేదాజ్ఞలు 01.09.2023 నుంచి 01.10.2023 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం బట్టి ఈ కాల పరిమితిని పొగించబడే అవకాశం కూడా ఉందని, నిషేదాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై ఐపిసి 188 హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

